లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:342 గురువారం 5-2-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily,
Should be filled in Guntur Courts Only

# ముడి పొగాకు ఉత్పత్తులపై సున్నా సుంకం



- కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్ కు మద్దతు తెలిపిన ఏపీ
- రాష్ట్రంలోని పొగాకు రైతులు, చిరువ్యాపారులకు ప్రయోజనమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 03:(లక్ష్యం న్యూస్)**

ఎలాంటి బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నాకు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. ఇది రాష్ట్రంలో జరిగే అన్ బ్రాండెడ్ పొగాకు వాణిజ్యానికి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈమేరకు కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. శుద్ధి చేయని పొగాకుకు(హెచ్ఎస్ కోడ్ 2401) వర్తించే సుంకం విధానాన్ని స్పష్టం చేస్తూ ఆర్థిక శాఖ ఈ గెజిట్ ను జారీ చేసింది. ఇక నుంచి అన్ బ్రాండెడ్ పొగాకు రీటైల్ విక్రయాలకు ఎక్సైజ్ సుంకం సున్నా గా పేర్కొంటూ ఈ గెజిట్ ను కేంద్రం విడుదల చేసింది. పొగాకు విక్రయాలపై పన్నుల విషయంలో ఏకరూపత, స్పష్టత, పారదర్శకంగా ఉండేలా ఈ గెజిట్ ను కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కీలకమైన ముందడుగని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో ఎలాంటి బ్రాండ్ లేని బల్క్ పొగాకు క్రయ విక్రయాలు, వాణిజ్యానికి స్పష్టమైన తేడా లేకపోవటంతో చట్టంలోని వేర్వేరు నిబంధనల కారణంగా ఇబ్బందులు తలెత్తేవి. ఈ తరహా అస్పష్ట విధానాల కారణంగా రైతులు, వ్యాపారులు నష్ట పోతున్న నేపథ్యంలో అన్ బ్రాండెడ్ ఉత్పత్తుల సుంకాన్ని సున్నా శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ గెజిట్ ద్వారా ఎక్సైజ్ డ్యూటీ విధింపులో వేర్వేరు వర్గీకరణల వల్ల జరిగే ఇబ్బందులు తగ్గనున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పొగాకు రైతులందరికీ మేలు చేసే నిర్ణయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులకు మంచి ధర దక్కటంతో పాటు వ్యాపారులకు, ఎగుమతులకు కూడా ప్రయోజనం చేకూర్చనుందని వివరించారు. స్పష్టమైన మార్గదర్శకాలు, నిబంధనల కారణంగా ఎక్సైజ్ డ్యూటీ ఎగవేత గణనీయంగా తగ్గుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తప్పుడు మార్గాల్లో పన్ను ప్రయోజనాలు పొందకుండా అడ్డుకునేలా ఉన్న ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థిస్తుందని అన్నారు. ఈ నోటిఫికేషన్ను దేశవ్యాప్తంగా ఒకేలా కఠినంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డుకు ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

**ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచే ఈ మార్పులు అమలు**

పొగాకు హెచ్ఎస్ 2401 కోడ్ కిందకు వచ్చే బ్రాండ్ లేని, రీటైల్ విక్రయాలకు కోసం ప్యాక్ చేయని పొగాకు ఉత్పత్తులకు సున్నా శాతం ఎక్సైజ్ సుంకం వర్తించనుంది. రైతులు సంచులలో విక్రయించే పొగాకు ఈ పరిధిలోకి రానుంది. ఇక దుకాణాల కోసం చిన్న చిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసిన పొగాకు ఉత్పత్తులకు, కంపెనీ బ్రాండ్ పేరు ముద్రించిన పొగాకు సంచులు, ప్యాకెట్లకు కూడా 18 శాతం ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ తన గెజిట్ లో పేర్కొంది. ఎక్సైజ్ సుంకంలో తాజా మార్పులతో ముడి పొగాకు సరఫరా వ్యవస్థకు ఉపశమనం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్య ప్రయోజనాల కోసం విక్రయించే ఉత్పత్తుల నుంచి ప్రభుత్వ ఆదాయానికి కూడా ఇబ్బంది ఉండదని వెల్లడించింది.

## "స్వయం" పేరుతో డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్

- జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను ఆకట్టుకునేలా బ్రాండింగ్
- సెర్ప్, మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, ఫిబ్రవరి 04:(లక్ష్యం న్యూస్)

డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్ కోసం "స్వయం" అనే పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఖరారు చేశారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించే అంశంపై బుధవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్షించారు.

## మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు


- సాస్కి నిధులతో బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం
- ఆదరణ -3 ద్వారా ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- బీసీ సంక్షేమశాఖ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



అమరావతి, ఫిబ్రవరి 04:(లక్ష్యం న్యూస్)

వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా, ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆదరణ 3 పథకం ద్వారా కులవృత్తుల వారీగా ఆధునిక పరికరాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం బీసీ సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణంతో పాటు అక్కడ సురక్షిత తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రూ.60 కోట్ల సాస్కి నిధులతో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం సూచించారు. 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. దీంతో పాటు హాస్టళ్లలో శానిటేషన్ తో పాటు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి

# లోక్‌సభ వాయిదా..



న్యూఢిల్లీ (లక్ష్యం న్యూస్)

విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య లోక్‌సభ గురువారంకి వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం బడ్జెట్‌పై రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. లోక్‌సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే మోదీ ప్రసంగానికి ముందే సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు.

## రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగ బ్యాక్ ల్యాగ్ పోస్టులు మార్చిలోపు భర్తీ చేయాలి

- దివ్యాంగ పాఠశాలల్లో అడ్మిషన్లపై విస్తృత ప్రచారం కల్పించాలి, అడ్మిషన్లు 100 శాతం పూర్తి కావాలిలి
- దివ్యాంగులకు ఉచిత త్రీవీలర్ మోటార్ సైకిళ్ల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి డా. స్వామి సమీక్ష సమావేశం




అమరావతి, ఫిబ్రవరి 04 (లక్ష్యం న్యూస్)

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగ బ్యాక్ ల్యాగ్ పోస్టులు ఈ ఏడాది మార్చిలోపు భర్తీ చేయాలని దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారుల్ని ఆదేశించారు.బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. దివ్యాంగులకు ఖణ×ణ కార్డులు, త్రీవీలర్ మోటార్ బైక్ ల పంపిణీ, దివ్యాంగ పాఠశాలల్లో అడ్మిషన్లు, వయోవృద్ధులకు వయో వందన ఆయుష్మాన్ భారత్ కార్డులు, సహాయ పరికరాల పంపిణీ, ట్రాన్స్ జెండర్స్ కి గుర్తింపు కార్డులు, నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ...దివ్యాంగ పాఠశాలల్లో అడ్మిషన్లపై విస్తృత ప్రచారం కల్పించాలి, అడ్మిషన్లు 100 శాతం పూర్తి కావాలి. దివ్యాంగ పాఠశాలల్లో మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలి. విద్యార్థులకు మెనూ అమలులో రాజీపడొద్దు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సాహించాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ ల్యాగ్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి మార్చిలోపు భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలి. దివ్యాంగులకు ఉచితంగా ఇచ్చే త్రీవీలర్ మోటార్ సైకిళ్ల పంపిణీకి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలి. వయోవృద్ధులకు సహాయ పరికరాలు ఎక్కువ మందికి పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## శివరాత్రి భక్తులకు కోటప్ప "కొండంత" ఏర్పాట్లు

- అన్ని శాఖల అధికారులూ అప్రమత్తంగా ఉండాలి
- భక్తులందరికీ మంచి దర్శనం అందించాలి
- ప్రభల ఊరేగింపుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి
-పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



పల్నాడు:(లక్ష్యం న్యూస్)

మహా శివరాత్రిని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీన కోటప్ప కొండకు వచ్చే భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని పల్నాడు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి బుధవారం నాడు మంత్రి గొట్టిపాటి కోటప్ప కొండపై జరుగుతున్న మహాశివరాత్రి పర్వదిన ఏర్పాట్లను, ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. కోటప్పకొండపై జరిగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే ప్రభల మహోత్సవ సమయంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులందరికీ మంచి దర్శనం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా గతేడాది ఎదుర్కొన్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాతో పాటు దేవాలయానికి విద్యుత్ అలంకరణ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. రాత్రి వేళ జరిగే ప్రభల ఊరేగింపు సమయంలో హై టెన్షన్ విద్యుత్ తీగలు ఉన్న ప్రాంతాల్లో ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలని, అవసరమైన చోట్ల నిలిపి వేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా., అదనపు సిబ్బందిని నియమించి పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని మంత్రి సూచించారు. లో ఓల్టేజ్ సమస్యతో పాటు విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. ఫైరింజన్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కోటప్ప కొండపై జరిగే మహా శివరాత్రిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు.కోటప్ప కొండపైనా, కింద ఉన్న భక్తులతో పాటు క్యూ లైన్లో ఉన్న వారికి కూడా మజ్జిగ, నీరు నిరంతరాయం సరఫరా చేయాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి సూచించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. అదే విధంగా అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్సులతో పాటు కొండ కింద, పైనా ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. లక్ష మందికి పైగా భక్తులు శ్రీ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునే అవకాశం ఉండటంతో దానికి తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. వృద్ధులు, వికలాంగుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు వారికి అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. అదే విధంగా పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్




గుంటూరు (లక్ష్యం న్యూస్)

గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందని, జంగిల్ రాజ్ నడుస్తోందని జగన్ తీవ్రంగా విమర్శించారు. దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నాడు గుంటూరు పర్యటనలో భాగంగా, ఇటీవల దాడికి గురైన అంబటి నివాసానికి వెళ్లిన జగన్, ధ్వంసమైన ఇంటిని, వాహనాలను పరిశీలించారు. గుడి నుంచి వస్తున్న అంబటిపై టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేశారని, పోలీసుల సమక్షంలోనే కార్లను పగలగొట్టారని ఆరోపించారు. బాధితుడైన అంబటిని అరెస్ట్ చేసి, దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణమని అన్నారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "ఇలాంటి దాడులతో వైసీపీ నాయకులను భయపెట్టగలమనుకుంటే మీ అంత మూర్ఖుడు లేడు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు. మూడేళ్లలో మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం" అంటూ చంద్రబాబు ప్రభుత్వానికి ఘాటు వార్నింగ్ ఇచ్చారు. చేసిన తప్పులకు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లెక్కలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.అనంతరం తిరుమల నెయ్యి వివాదంపై కూడా జగన్ స్పందించారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని ల్యాబ్ నివేదికలు స్పష్టం చేశాయని, కేవలం తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చంద్రబాబు కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## బడ్జెట్ కూర్పుపై

### బడ్జెట్ కూర్పుపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రులు సమీక్ష



అమరావతి:(లక్ష్యం న్యూస్)

2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, హోం మంత్రి వంగలపూడి అనిత పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు హోం శాఖకు అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. పోలీస్ శాఖ మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగం, సిబ్బంది అవసరాలు తదితర అంశాలపై అధికారులు మంత్రులకు వివరించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సెక్రటరీలు వినయ్ కుమార్, రోనాల్డ్ రాస్, జాయింట్ సెక్రటరీ గౌతమ్ అల్లాడ, హోమ్ శాఖ సెక్రటరీ విజయ్ కుమార్, అడిషనల్ డీజీ మధుసూదన్, ఐజీ రవిప్రకాష్తో పాటు పలువురు ముఖ్య అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రులు ఈ సందర్భంగా తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసిన 'నటకిరీటి'డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.



గుంటూరు,(లక్ష్యం న్యూస్)

ప్రముఖ సినీ నటులు, 'నటకిరీటి' డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుని మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే రాజేంద్ర ప్రసాద్ కు భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డును ప్రకటించిన నేపథ్యంలో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజేంద్ర ప్రసాద్ ను సాదరంగా ఆహ్వానించి, ఆయనను ఘనంగా సత్కరించారు. నాలుగు దశాబ్దాలుగా వెండితెరపై వైవిధ్యమైన పాత్రలతో, హాస్యంతో కోట్లాది మంది ప్రేక్షకులను అలరించడమే కాకుండా, తెలుగు సినిమా ఖ్యాతిని పెంచినందుకు ఆయనకు ఈ పురస్కారం లభించినది.రాజేంద్రప్రసాద్ కు పద్మశ్రీ పురస్కారం రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

## రాయలసీమకు ఐదేళ్లు ద్రోహం చేసి, నేడు దొంగ దీక్షలా?

**- టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి**



మంగళగిరి:(లక్ష్యం న్యూస్)

రాయలసీమకు గత ఐదేళ్ల ద్రోహం చేసి నేడు... రాయలసీమ వైసీపీ నాయకులు నీళ్ల డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

# మనమిత్ర హాయ్ గా ఉంది

- అరకోటికి పెరిగిన యూజర్లు
- 2.50 కోట్లకుపైగా సేవలు (లావాదేవీలు) అందుకున్న యూజర్లు
- వాట్సప్ గవర్నెన్స్ కు గణనీయంగా పెరుగుతున్న ఆదరణ
- ఉన్న చోటు నుంచే క్షణాల్లో పనులు పూర్తి
- బిల్లుల చెల్లింపుల నుంచి పట్టాదారు పాసుపుస్తకాల డౌన్‌లోడు వరకు
- అన్నీ మొబైల్ ఫోనులోనే పూర్తి చేసుకునే సదుపాయం
- రాష్ట్రం బయట ఉన్న ఏపీ వారూ ఉపయోగించుకుంటున్న తీరు
- ప్రతి ఇంటి చిరునామాగా మారిన మనమిత్ర నెంబరు 9552300009

అమరావతి:(లక్ష్యం న్యూస్)

ఏలూరుకు చెందిన ఎం. కిశోర్ బెంగళూరులో ఛార్టెర్డ్ అకౌంటెంటుగా పనిచేస్తున్నారు. గతంలో ఆయన ఏలూరులోని తన సొంత ఆస్తికి సంబంధించి పన్నులు చెల్లించాలన్నా పనులు మానుకుని ఇక్కడికి రావాల్సి వచ్చేది. ఒకటి రెండు రోజులు ఇక్కడ ఉన్న కార్యాలయాల చుట్టూ తిరగడానికే పని సరిపోయేది. ఇప్పుడు ఆయనకు ఆ ఇబ్బంది లేదు. తన మొబైల్ ఫోనులోనే తాను చెల్లించాల్సిన పన్నులు పూర్తి చేసుకుంటున్నారు. మరిన్ని సేవలు పొందుతున్నారు. పల్నాడు జిల్లా నాదేండ్లకు చెందిన సరళది ఇదే తరహా అనుభవం. ఆమె హైదరాబాద్‌లో పనిచేస్తోంది. గతంలో ఆమె పన్నులు కట్టాలన్నా, రెవెన్యూ సేవలు పొందాలన్నా పనులు మానేసుకుని హైదరాబాద్ నుంచి ఇంటికి రావాల్సి వచ్చేది. ఇప్పుడు ఆమెకు ఆ అవసరం కనిపించడం లేదు. హైదరాబాద్ నుంచే తన మొబైల్ ఫోనులో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా బిల్లులు చెల్లింపు మొదలు, దరఖాస్తు చేసుకోవడం వరకు అన్ని సేవలు పొందుతోంది. ఇటీవలే శ్రీశైలం మల్లన్న స్వామి దర్శనానికి టికెట్లు బుక్ చేసుకుంది. అనకాపల్లి మండలం మామిడిపాలెంకు చెందిన సురేష్ ఒక ప్రవైటు కంపెనీలో మేనేజరుగా పనిచేస్తున్నారు. ఉదయం ఆఫీసుకు వెళ్లి ఇంటికి రావాలంటే రాత్రి 8 గంటలవుతుంది. సర్టిఫికెట్ కావాలన్నా, పన్నులు చెల్లించాలన్నా ప్రత్యేకించి సెలవు పెట్టుకుని సచివాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఆయనకు ఇప్పుడా అవరం కనిపించడం లేదు. తన మొబైల్ ఫోనులోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే తనకు కావాల్సిన ఓబీసీ సర్టిఫికెట్ కోసం హాయిగా దరఖాస్తు చేసుకున్నారు. మనమిత్రతో హాయ్‌గా సేవలు పొందుతున్న లక్షలాది మంది పౌరుల్లో వీరు ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. ప్రభుత్వ కార్యాలయాలకు ఏమాత్రం వెళ్లాల్సిన పనిలేకుండా తామున్న చోటు నుంచే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పుడు ఏపీలో లక్షలాది మంది ప్రజలు హాయిగా సేవులు పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను ఆనందంగా ఆస్వాధిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన మనమిత్ర, వాట్సాప్ గవర్నెన్స్ కు ప్రజల ఆదారణ పెరుగుతోంది. ప్రజలు ఇప్పుడిప్పుడే ఈ సదుపాయం ఉపయోగాలేంటో అర్థం చేసుకుంటున్నారు. వాట్సాప్ ఉపయోగించడానికి మొగ్గు చూపుతున్నారు. మనమిత్ర ఉపయోగించేవారి సంఖ్య ప్రస్తుతం అరకోటి దాటింది. రాష్ట్రంలో ప్రజలెవ్వరూ కూడా తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ప్రభుత్వాన్ని ప్రజల వద్దకే తీసుకెళ్లాలనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆశయం. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేస్తూ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కార్యక్రమానికి రూపుకల్పన చేశారు. గత ఏడాది జనవరిలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఏడాది కాలంలో వాట్సాప్ గవర్నెన్స్ యూజర్ల సంఖ్య రోజురోజుకీ గణణీయంగా పెరుగుతూ ప్రజాదరణ చూరగొంటోంది.

### వెయ్యికిపైగా సేవలు

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పౌరులకు దాదాపు వెయ్యికిపైగా సేవలు కల్పించనుంది. ప్రస్తుతం 900కుపైగా సేవలు మనమిత్ర ద్వారా అందుతున్నాయి. ఈ నెలలో ఈ సేవలు వెయ్యికి దాటనున్నాయి. ఆర్టీసీ బస్సు టికెట్ల రిజర్వేషన్లు మొదలు, మున్సిపాల్టీ, పంచాయతీల్లో ఆస్తిపన్ను, నీటి పన్నుల చెల్లింపులు, కరెంటు బిల్లుల చెల్లింపులు, రెవెన్యూ, పోలీసు, పింఛన్లు, రిజిస్ట్రేషన్ సేవలు, తల్లికి వందనం, సర్టిఫికెట్లు, ఓబీసీ, ఇన్‌కమ్, ప్రభుత్వం నిర్వహించే అన్ని ప్రవేశ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు, ఫలితాలు కూడా ఇందులోనే డౌన్ లోడు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే సదుపాయం ఇలా పలు రకాల సేవలను మనమిత్ర ద్వారా పౌరులకు అందిస్తోంది.

### పట్టాదారు పాసుపుస్తకం పొందొచ్చు

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేశారు. ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన వివరాలన్నీ తమ సెల్‌ఫోన్ లోని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తెలుసుకోవచ్చు. 1-బీ అడంగళ్ కాపీని ఇందులోనే డౌన్ లోడు చేసుకోవచ్చు. పట్టాదారుపాసుపుస్తకం ఈ-కాపీని కూడా ఇందులో డౌనులోడు చేసుకోవడంతో పాటు తమ ఆస్థులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. గతంలో ఈ పనుల కోసం ప్రజలు పనులు మానేసుకుని రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేదు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఈసీ (ఎన్క్యుంబరెన్సు సర్టిఫికెట్)కూడా ఇందులోంచి డౌను లోడు చేసుకోవచ్చు.

### ఆలయాల సేవలన్నీ

తిరుమల శ్రీవారి ఆలయంలో వేంకటేశ్వరస్వామికి చేసే ఆర్జిత సేవల టికెట్లు, దర్శనాల టికెట్ల బుకింగ్ మొదలు, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, సింహాచలం, అన్నవరం, తదితర ప్రముఖ ఆలయాలతో పాటు దేవాదాయ శాఖ పరిధిలోని ప్రధాన ఆలయాల్లో సేవలకు సంబంధించి వాట్సాప్‌లో భక్తులు ముందుగానే నమోదు చేసుకోవచ్చు. అలాగే ఆయా ఆలయాలకు భక్తులు కానుకలను కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ-హుండీకి పంపొచ్చు.

### 9552300009 సేవ్ చేసుకోండి

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులందరూ సులభంగా సేవలు పొందడానికి వారి యాండ్రాయిడ్ మొబైల్ ఫోనులో 9552300009 నెంబరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. వాట్సాప్‌లో ఈ నెంబరుకు హాయ్ అని మెసేజ్ పంపితే చాలు, అందులో ప్రభుత్వం పౌరులకు అందిస్తున్న సేవలన్నీ కనిపిస్తాయి. పౌరులు తమకు ఎలాంటి సేవలు కావాలో అందులో తెలుసుకుని చాలా సులభంగా ఇట్టే క్షణాల్లో ఆ సేవలను పొందవచ్చు.

### తెలుగులోనూ పనిచేస్తుంది

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ఇంగ్లీషు, తెలుగు భాషల్లోనూ పనిచేస్తుంది. అందువల్ల పౌరులు దీన్ని ఉపయోగించడం ఎంతో తేలిక. పైగా సేవలు కూడా ఎంతో సులభంగా పనిచేస్తాయి.

### వాయిస్ ద్వారా కూడా

వాట్సాప్‌లో టైపు చేయడం తెలీని వారు తమకు ఏం కావాలో వాయిస్ ద్వారా చెప్పడం ద్వారా కూడా ఆ సేవలు పొందవచ్చు. ఆ విధంగా పనిచేసేలా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు) ఆధారితంగా పనిచేస్తుంది.

### 50 లక్షలకు చేరిన యూజర్లు

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను రాష్ట్రంలో వినియోగించేవారి సంఖ్య 50 లక్షలకు చేరుకుంది. వీరు పలుమార్లు ప్రభుత్వ సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పొందారు. ఈ ప్రకారం ఈ యూజర్ల అందుకున్న సేవలు, చేసిన లావాదేవీలు 2.50 కోట్లకుపైగా ఉన్నాయి. వీరంతా కూడా ఎలాంటి అంతరాయాలు లేకుండా క్షణాల్లో సేవలను వాట్సాప్ గవర్నెన్సప్ ద్వారా పొందారు.

# రాయలసీమకు ఐదేళ్లు ద్రోహం చేసి, నేడు దొంగ దీక్షలా?

## - టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి

(మొదటి పేజీ తరువాయి )

జగన్ రెడ్డి హయాంలో రాయలసీమ లిఫ్ట్ పథకాన్ని ఎన్జీటీ నిలుపుదల చేస్తే... నాలుగేళ్లు కౌంటర్ దాఖలు చేయలేదు. నేడు చంద్రబాబు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నాయకులు పోతిరెడ్డిపాడుకు పోయి ఏం చెబుతారు రాయలసీమ లిఫ్ట్ ఆపింది జగన్ పాలనలోనే అని చెబుతారా? రాయలసీమలో 49 ఎమ్మెల్యే, 8 ఎంపీలు ఇస్తే... జగన్ రెడ్డి సీమకు చేసింది గుండు సున్నా. జగన్ రెడ్డి కుటుంబం రాయలసీమకు ద్రోహం చేస్తే... చంద్రబాబు ప్రభుత్వం న్యాయం చేస్తోంది. కూటమి ప్రభుత్వంలో ఈ 19 నెలల పాలనలోనే రూ.8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశాం. హంద్రీనీవాను రూ.3870 కోట్లు ఖర్చు చేసి 738 దూరంలో ఉన్న కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాం. 190 రోజుల్లో హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీలు తరలించాం. రాయలసీమలోని ప్రతి జిల్లాకు కృష్ణా జలాలను అందించాం. రూ.12 వేల కోట్లుకు జగన్ జీఓలు ఇచ్చి... రూ.12 కోట్లు ఖర్చు చేయలేదు. 2014-19 మధ్య కాలంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను జగన్ రెడ్డి పట్టించుకోలేదు. రాయలసీమకు చెందిన దాదాపు 102 ప్రాజెక్టులను ప్రీ క్లోజ్ పేరుతో రద్దు చేశాడు. రూ.12 వేల కోట్లకు జీఓలు ఇచ్చి ఒక్క ప్రాజెక్టుకు రూ.12 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాజోలు ప్రాజెక్టుకు జీఓ ఇచ్చి పూర్తి చేయలేదు. జీఎన్ఎస్ఎస్ కెనాల్స్ ను పూర్తి చేయలేదు. నేడు పోతిరెడ్డిపాడుకు పోయి మొసలి కన్నీరు కారిస్తే ప్రజలు నమ్ముతారా. ప్రాంతీయ విధ్వేషం కోసమే వైసీపీ పోతిరెడ్డిపాడు డ్రామా ఆడుతోంది. జగన్ తన గురువైన కేసీఆర్ ను ఎందుకు రాయలసీమ లిఫ్ట్ కోసం ఒప్పించలేదు. వంద సార్లు ప్రధానమంత్రిని కలిసి ఎందుకు ఎన్జీటీ స్టేని ఎత్తించలేక పోయావు జగన్ రెడ్డి. పోతిరెడ్డిపాడు నుంచి 366 టీఎంసీల నీటిని రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, రిజర్వాయర్లకు తరలించి నిల్వ చేశాం. చంద్రబాబు పాలనలో రాయలసీమ రైతులు నేడు ప్రశాంతంగా సాగు చేసుకుంటున్నారు. రాయలసీమలో వలసలు లేవు, కరువు లేదు. లక్షల కోట్ల పెట్టుబడులు రాయలసీమకు తీసుకొస్తున్న ఘనత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లది. నీ పాలనలో డ్రిప్ ఇరిగేషన్ ను రద్దు చేస్తే... చంద్రబాబు పాలనలో డ్రిప్ ఇరిగేషన్ లోనే దేశంలోనే అనంతపురం జిల్లాను అగ్రభాగాన నిలిపాం. ఉద్యాన పంట హబ్ గా మార్చేందుకు రూ.40 వేల కోట్లతో పుర్వోదయ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చేస్తున్నాం.
ముచ్చుమర్రి ద్వారా 798 అడుగుల నుంచి నీరు తీసుకునే సౌకర్యం:2017లోనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం కృష్ణా జలాలు శ్రీశైలం ప్రాజెక్టులో 798 అడుగుల వద్ద కూడా నీటిని తీసుకునే వెసులుబాటును తీసుకొచ్చింది. కేవలం చంద్రబాబుకు మంచి పేరు వస్తుందని రాయలసీమ లిఫ్ట్ పేరుతో డ్రామా ఆడాడు. ముచ్చుమర్రి పంపులకు విద్యుత్ బిల్లులను కూడా జగన్ చెల్లించలేదు. శ్రీశైలం పంజ్ పూల్ ప్రమాదంలో ఉన్నా జగన్ నిధులు ఇవ్వలేదు. అలగనూరు, గోరుకల్లుకు మరమ్మతులకు డబ్బులు ఇవ్వలేదు. రాయలసీమకు తీరని ద్రోహం చేసి నేడు వెళ్లి దీక్షలు చేస్తే రాయలసీమ ప్రజలు నమ్ముతారా? 2014-19 లో రూ.12,011 కోట్లు ఖర్చు చేశాం. 19 నెలల్లో రూ.8 వేల కోట్లు ఖర్చు చేశాం. జగన్ రెడ్డి కనీసం రూ.2 వేలకోట్లు ఖర్చు చేయలేదు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 60 మంది చనిపోతే పరామర్శించేందుకు కూడా జగన్ పోలేదు. నేడు రాయలసీమ పేరుతో దొంగ దీక్ష చేస్తున్నారు. రాయలసీమకు రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 2 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారు. రాయలసీమను డ్రోన్ హబ్, సోలార్ హబ్ గా మార్చేలా చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. జగన్ తన హయాంలో 7 సార్లు కరెంట్ బిల్లులు పెంచితే... మేం కరెంట్ బిల్లులు తగ్గించాం. జనం దృష్టిని మళ్లించేందుకే జగన్ రెడ్డి దొంగ దీక్షల డ్రామా ఆడుతున్నారు. పెట్టుబడిదారులను బెదిరించేలా రాష్ట్రంలో అల్లర్లు, అశాంతిని రెకెత్తించే కుట్రలు చేస్తున్నారు. పోతిరెడ్డిపాడుతో సహా రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తి చేస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుంది.

# ముడి పొగాకు ఉత్పత్తులపై సున్నా సుంకం

(మొదటి పేజీ తరువాయి )

ముడి పొగాకు రీటైల్ విక్రయాలు పన్ను పరిధిలోకి వస్తుందా లేదా ప్యాకింగ్ వల్ల పన్ను రేటు మారుతుందా అన్న అంశాలపై నిబంధనలు అస్పష్టంగా ఉండేవని.. ప్రస్తుత గెజిట్ నోటిఫికేషన్ తో సందేహాలు తొలగిపోయాయని ఆర్థిక శాఖ వెల్లడించింది. బ్రాండ్ లేని ప్యాకింగ్ లేని పొగాకు రీటైల్ విక్రయాలపై 2026 ఫిబ్రవరి 1 తేదీ నుంచి సున్నా ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. మిగిలిన పొగాకు ఉత్పత్తులన్నిటి పైనా 18 శాతం మేర ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని తద్వారా ఆడిటింగ్, బిల్లింగ్ సమయంలో తలెత్తే వివాదాలు తగ్గనున్నాయని ప్రభుత్వం తెలియచేసింది. ఈ నిర్ణయం ద్వారా రైతులు, చిరువ్యాపారులకు ప్రయోజనం కలుగనుంది. రైతులు సాగు చేసిన పొగాకును యథాతథంగా ఎలాంటి బ్రాండ్ లేకుండా సంచుల్లో బల్క్ గా విక్రయిస్తున్నందున దీనికి ఎలాంటి సుంకమూ ఇక వర్తించదని నోటిఫికేషన్ పేర్కొంది. తద్వారా వారికి నేరుగా ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో అస్పష్టమైన నిబంధనల వల్ల అధికారులు రైతులను కూడా ప్రశ్నించే పరిస్థితి ఉండేది. ప్రస్తుత నిర్ణయంతో రైతులకు ఇబ్బందులు తప్పాయి. బల్క్ పొగాకుపై ఎలాంటి పన్నూ లేకపోవటంతో రైతులకు మెరుగైన ధర కూడా లభించే అవకాశం ఉందని రాష్ట్రప్రభుత్వం తెలియచేసింది. దీంతో పాటు బ్రాండెడ్ ఉత్పత్తుల రీటైల్ విక్రయాల్లో ముడి పొగాకు పేరుతో జరిగే దుర్వినియోగానికి కొత్తగా జారీ చేసిన మార్గదర్శకాలు అడ్డుకట్ట వేయనున్నాయి.

## మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు

(మొదటి పేజీ తరువాయి )

ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రూ.60 కోట్ల సాస్కి నిధులతో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం సూచించారు. 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. దీంతో పాటు హాస్టళ్లలో శానిటేషన్ తో పాటు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా బోధన సహా అన్ని అంశాల్లోనూ బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలని సూచనలు ఇచ్చారు. బీసీ విద్యార్థులకు విద్యాపరమైన అంశాల పర్యవేక్షణకు అపార్ ఐడీలను నమోదు చేసి అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న బీసీ భవనాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న 6 మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా మార్చాలని సీఎం ఆదేశించారు. బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టు కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో బీసీ స్టడీ సర్కిళ్లను తదుపరి స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. వెనుకబడిన వర్గాలకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని వారికి ప్రయోజనం కలిగేలా పథకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## "స్వయం" పేరుతో డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్





(మొదటి పేజీ తరువాయి )

బ్రాండింగ్ కల్పించే ప్రక్రియలో భాగంగా అధికారులు ప్రతిపాదించిన వివిధ పేర్లు.. లోగోలను సీఎం పరిశీలించారు. అధికారులు ప్రతిపాదించిన రెండు లోగోలను పరిశీలించిన సీఎం... లోగో ఖరారుపై డ్వాక్రా సంఘాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. మెజార్టీ అభిప్రాయం మేరకు లోగో ఖరారుపై నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."డ్వాక్రా మహిళలు అద్భుతమైన ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వారికి మంచి మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్థానికంగా ఉండే మార్కెట్లే కాకుండా.. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను కూడా ఆకర్షించేలా.. మహిళా ఉత్పత్తులకు డిమాండ్ పెరగాలంటే అదే స్థాయిలో బ్రాండింగ్ ఆకర్షణీయంగా ఉండాలి. బ్రాండ్ పేరు, లోగో ఆకట్టుకునేలా ఉండాలి. బ్రాండ్ పేరు, లోగోతోనే కాన్సెప్ట్ అందరికీ అర్థమయ్యేలా ఉండాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఉత్పత్తులను తెస్తున్నారు కాబట్టి... స్వయం అనే పేరు బాగుంటుంది. అదే తరహాలో లోగో డిజైన్ కూడా ఉండాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు అనుగుణంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది పనిచేయాలి

- స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులందరికీ పదోన్నతుల కల్పనకు చర్యలు
- స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలపై పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక అధికారుల నియామకం
- ప్రజల్లో సంతృప్తి పెంపే లక్ష్యంగా సిబ్బంది మెరుగైన సేవలందించాలి
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి
- వెలగపూడి సచివాలయంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారులతో మంత్రి డా. స్వామి సమీక్ష సమావేశం

అమరావతి, ఫిబ్రవరి 04 (లక్ష్యం న్యూస్)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు అనుగుణంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారులతో మంత్రి డిఎస్ బీవీ స్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల రేషనలైజేషన్, పదోన్నతులు, మూడంచెల వ్యవస్థ తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలపై పర్యవేక్షణకు ప్రతి జిల్లాకొక అధికారి, ప్రతి మండలానికొక అధికారి చొప్పున డిప్యూటేషన్ పై నియామకంపైనా మంత్రి అధికారులతో చర్చించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులందరికీ ఇబ్బందులు లేకుండా పదోన్నతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో పని చేయని కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆధార్ క్యాంపులో ఏర్పాటు చేయాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా స్వర్ణ గ్రామం,



స్వర్ణ వార్డు సిబ్బంది పనిచేయాలని, సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ప్రజల్లో సంతృప్తి పెంపే లక్ష్యంగా మెరుగైన సేవలందించాలనిమంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# అంబేద్కర్ గరుకులాల్లో 100 శాతం ఉత్తీర్ణత, 100 శాతం అడ్మిషన్లే లక్ష్యం

- ఉత్తీర్ణత శాతం పెంచితే డిసివోలు, ప్రిన్సిపాళ్లకు సన్మానాలు, ఉత్తీర్ణతా శాతం తగ్గితే మెమోలు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- అంబేద్కర్ గురుకులాల డీసీవోలు, ప్రిన్సిపాళ్ళతో మంత్రి డా. స్వామి జామ్ వీడియో కాన్ఫరెన్స్

అమరావతి, ఫిబ్రవరి 04 : (లక్ష్యం న్యూస్)

డా.బి ఆర్ అంబేద్కర్ గరుకులాల్లో 100 శాతం ఉత్తీర్ణత,100 శాతం అడ్మిషన్లే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం తాడేపల్లి ~ఞూజొ=జు×ూ కార్యాలయంలో డీసీవోలు, ప్రిన్సిపాళ్ళతో మంత్రి జామ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పది, ఇంటర్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం, వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లపై సుమారు 3 గంటల పాటు ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు. పాఠశాలల వారీగా ఎంత మంది విద్యార్థులు పాస్ అవుతారు, ఎంతమంది విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రతి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి. ఉత్తీర్ణత శాతం పెంచితే డిసివోలు, ప్రిన్సిపాళ్లకు సన్మానాలు చేస్తాం, ఉత్తీర్ణతా శాతం తగ్గితే మెమోలు జారీ చేస్తాం. వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో బయట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. అడ్మిషన్ల పెంపునకు ఆయా జిల్లాల కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాలి. పేద విద్యార్థుల భవిష్యత్తు, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రస్తుతం ఉన్న నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లను మరిన్ని ఏర్పాటు చేస్తాం. ప్రిన్సిపాళ్లు విద్యార్థుల చేత ఎంసెట్, ఐఐటీ, నీట్, పలు ప్రఖ్యాత యూనివర్సిటీలకు




దరఖాస్తులు చేయించాలి. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. సిబ్బంది బాధ్యతయుతంగా పనిచేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సమావేశంలో APSWREIS సెక్రటరీ IAS వి. ప్రసన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6,500 మందికి విద్యార్థులకు సైకిళ్లు అందజేత

- విద్యార్థులు నడిచే ఇబ్బంది తప్పించేందుకే సైకిళ్ల పంపిణీ
- ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య
- తల్లికి వందనం కోసమే రూ.10,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి:(లక్ష్యం న్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంటి నుంచి పాఠశాలలకు నడిచి వచ్చే ఇబ్బందిని తప్పించేందుకే సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గంలో ప్రారంభించినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని కొమ్మినేనివారి పాలెం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 105 మందికి, వల్లాపల్లి పాఠశాలకు చెందిన 71 మందికి, అంబడిపూడి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 124 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి బుధవారం నాడు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు.. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వివరించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 6,500 మంది విద్యార్థులకు అసిస్ట్ సేవా సంస్థతో పాటు పలువురు దాతలు అందించిన సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లను పంపిణీ చేశామన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కొందరు ఇంటర్ విద్యార్థులకు కూడా సైకిళ్లను అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. ఒక్కొక్కటి రూ.1.30 లక్షల విలువైన ట్రై సైకిళ్లను కూడా 135 మందికి అందించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మరో 4000 మంది ఉన్నత పాఠశాల విద్యార్థులకు దశల వారీగా సైకిళ్లను అందిస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. గతంలో ఒక్కో టీచర్ ఐదు తరగతులు చెప్పే వారని, ఇప్పుడు ప్రతి క్లాస్ కూ ఒక టీచర్ ఉన్నారని తెలిపారు. అదే విధంగా అర్హులైన విద్యార్థులు అందరికీ, కుటుంబంలో ఎంత మంది ఉన్నా., ఒక్కొక్కరికీ రూ.15,000 అందిస్తున్నామని చెప్పారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం విద్యార్థుల కోసమే రూ.10,000 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఒక్కో ఇంట్లో ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి., ఒక్కరికే సహాయం చేశారని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం షూలు, యూనిఫాంలు ఇచ్చారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో నాణ్యమైనవి ఇవ్వడంతో పాటు ప్రతి విద్యా సంవత్సర ఆరంభానికే పుస్తకాలు కూడా అందిస్తున్నామన్నారు.

### పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్...

సైకిళ్ల పంపిణీ అనంతరం నారాయణ స్కూల్ వారు అందించిన 10వ తరగతి స్టడీ మెటీరియల్ ను అద్దంకి నియోజకవర్గ పదో తరగతి విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గం పరిధిలో పదో తరగతి చదివే 2000 మందికి కూడా ఈ స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులు



అందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. అదే విధంగా ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన పీ4 పథకం స్ఫూర్తిగా అవకాశం ఉన్న అందరూ సమాజానికి ఎంతో కొంత చేయాలన్నారు. తన విజ్ఞప్తి మేరకు చాలా మంది దాతలు సైకిళ్ల పంపిణీలో భాగస్వాములు అయ్యారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తాను కూడా కొన్ని మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు సొంత ఖర్చుతో సైకిళ్లను అందించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
గురువారం 5-2-2026

## నూతన వస్త్రాలంకరణ వేడుకలు లో పాల్గొన రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి



**రెడ్డిగూడెం,ఫిబ్రవరి :4( లక్ష్యం ప్రతినిధి )**

రెడ్డిగూడెం మండలం కూనపరాజు పర్వ గ్రామానికి చెందిన అంబటి రాంబాబు, సావిత్రి దంపతుల కుమార్తె "హరిప్రియ" నూతన వస్త్రాలంకరణ వేడుకలు లో పాల్గొని చిన్నారి నీ ఆశీర్వదించిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి మరియు తోటకూర రవిబాబు పాలంకి సురేష్ రెడ్డి సర్పంచ్ మాతంగి వెంకటేశ్వర రావు బందారు శ్రీను లింగినేని సత్యం తదితరులు.. పాల్గొన్నారు

## ఆక్రమణలు తొలగించండి.. ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్





**కొల్లిపర ఫిబ్రవరి 04 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర గ్రామ పరిధిలోని ప్రధాన రహదారి మరియు డ్రైనేజీ ఆక్రమణ చేసిన వారిని వెంటనే ఆక్రమణలు తొలగించాలని ఎస్ఐ ఎన్.సి. ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణాలు వారు ఆక్రమించుకోవడం వల్ల ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందని దానివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఇప్పటికే పంచాయతీ వారు నోటీసులు జారీ చేసి ఉన్నారు కాబట్టి రెండు రోజుల్లోగా ఆక్రమణలను తొలగించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అన్న క్యాంటీన్లలో సమయపాలన పాటించండి



**గుంటూరు ఫిబ్రవరి 4 (లక్ష్యం న్యూస్)**

అన్నక్యాంటీన్లలో ఆహార సరఫరా నిర్దేశిత సమయానికి అందించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో ఆహార సరఫరా నిర్దేశిత సమయానికి జరిగేలా నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. క్యాంటీన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వ్యర్థాలను నేరుగా డ్రైన్ లోకి వేయకుండా మెష్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్యాంటీన్లకు వచ్చే ప్రజలతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.

## పీకల వాగు ముంపు పై సమగ్ర నివేదిక ఇవ్వండి



**గుంటూరు ఫిబ్రవరి 4 (లక్ష్యం న్యూస్)**

నగరంలో మురుగుపారుదలకు కీలకమైన పీకలవాగుని సమగ్రంగా సర్వే చేసి, నివేదిక ఇవ్వాలని సిటి ప్లానర్ ని, పూడికతీతకు ప్రతిపాదనలు అందించాలని ఎస్ఈని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవితో కలిసి బ్రాడీపేట, కంకరగుంట ఆర్యూబీ, కోబాల్ట్ పేట, దేవాపురం ప్రాంతాల్లో పీకలవాగుని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పీకలవాగు అత్యంత ప్రధానమైన డ్రైన్ అని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఆక్రమణల వలన వర్షాకాలం పొంగి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెచ్చారన్నారు. పీకలవాగుని సమగ్రంగా సర్వే చేసి, పూర్తి స్థాయి వివరాలు అందించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. పీకలవాగులో పూడిక తీయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పీకలవాగు చుట్టూ ప్రక్కల నివాసాల వారు వ్యర్థాలను అందులో వేస్తున్నారని, అలా వేయకుండా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు అవగాహన కల్గించాలని, అవసరమైతే అపరాధ రుసుం విధించాలన్నారు. కోబాల్ట్ పేటలో లో లెవల్ ప్రాంతాల్లో డ్రైన్ నిర్మాణాలకు అంచనాలు సిద్ధం చేయలని ఈఈని ఆదేశించారు.

శాసన సభ్యులు మాధవి మాట్లాడుతూ పీకలవాగులో పూడిక తీయక పోవడం, ఆక్రమణల వలన వర్షాకాలం స్థానిక ప్రజలు మురుగులోనే నివాసం ఉండాల్సి వస్తుందన్నారు. నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లను కూడా మాస్టర్ ప్లాన్ మేరకు విస్తరణ చేయాలని కోరారు. వాగుపై ఉన్న కల్వర్ట్ ల మరమత్తులను కూడా చేపట్టాలన్నారు.పర్యటనలో సిపి రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ వేణు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బారుతో సమస్యలకు సత్వర పరిష్కారం.

### -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
















**రెడ్డిగూడెం, ఫిబ్రవరి :4 (లక్ష్యం ప్రతినిధి )**

'ప్రజాదర్బారు'తో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

రెడ్డిగూడెంలోని మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బారులో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.

నిర్విరామంగా వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యల పరిష్కారం కోసం ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజాదర్బారు వేదికలో అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడకు వచ్చే సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు.

అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రతి సమస్యకు మొక్కుబడిగా కాకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం లభించాలని అన్నారు.

ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ బాధ్యతతో పని చేయాలన్నారు. సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కూటమి




ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

ప్రజాదర్బారులో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, వివిధ శాఖలకు సంభందించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు.

సమస్య తీవ్రతను బట్టి వెంటనే పరిష్కరించే అవకాశం




ఉన్నవాటిని తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అధికారులను ఆదేశించారు.

నిధుల మంజూరుతో ముడిపడిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. మరికొన్ని సమస్యలపై సమగ్రంగా విచారించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ఆయుషిని ఆశీర్వదించిన మైలవరం ఎమ్మెల్యే





**రెడ్డిగూడెం,ఫిబ్రవరి: 4 (లక్ష్యం ప్రతినిధి)**

రెడ్డిగూడెం మండలంలోని రంగాపురం గ్రామ వాస్తవ్యులు, టీడీపీ నాయకులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి గారి మనుమరాలు శ్రీ ఆయుషి పుష్పాలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపిన మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు రెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు తెలుగుదేశం ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు





## కారంపూడి ఎంపీపీ పదవి టీడీపీ ఖాతాలోకి ఏకగ్రీవంగా బొల్లినేడి కనకదుర్గ శ్రీనివాసరావు ఎన్నిక





**కారంపూడి, ఫిబ్రవరి 4(లక్ష్యం న్యూస్)**

కారంపూడి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పల్నాడు జిల్లా ఇండస్ట్రీ ఎడి, ఎన్నికల అధికారి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో టీడీపీకి చెందిన వేపకంపల్లి ఎంపీటీసీ సభ్యులు బొల్లినేడి కనకదుర్గ, శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎంపీపీగా ఎన్నికయ్యారు.

మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ప్రక్రియ

మధ్యాహ్నం 12 గంటలకు పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. కూటమి నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై బొల్లినేడి కనకదుర్గ, శ్రీనివాసరావు నామినేషన్లు దాఖలు చేయించారు.

ఇతర నామినేషన్లు లేకపోవడంతో ఏకగ్రీవం

నిర్దేశిత గడువు ముగిసే వరకు మరే ఇతర అభ్యర్థులు నామినేషన్లు వేయకపోవడంతో, 11 మంది ఎంపీటీసీ సభ్యులు మద్దతు తెలపగా గాదేవారిపల్లి ఎంపీటీసీ సైదా రెడ్డి బలపరిచారు. దీంతో ఎన్నికల అధికారి నవీన్ కుమార్ బొల్లినేడి కనకదుర్గ, శ్రీనివాసరావులను ఎంపీపీగా అధికారికంగా ప్రకటించారు.

ఎన్నిక పత్రం అందజేత

ఎన్నికల అనంతరం నవీన్ కుమార్ చేతుల మీదుగా నూతన ఎంపీపీకి ఎన్నిక పత్రాన్ని అందజేశారు.


కూటమి నేతల అభినందనలు

ఈ సందర్భంగా పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, మునుగోటి సత్యం, గోళ్ళ సురేష్ యాదవ్, చప్పిడి రాము, ఉన్నం లక్ష్మీనారాయణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, చావా వీరాంజనేయులు, నాగవరపు రామకృష్ణ, బాలు నాయక్, బొమ్మెన శేషగిరి, దోర్నాల బ్రహ్మారెడ్డి, మాదల శ్రీహరి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం

**కొల్లిపర ఫిబ్రవరి 04 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకులు బత్తుల సుబ్బారావు అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి బత్తుల సుబ్బారావు కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, ఎక్స్ ఎంపీటీసీ, గోళ్ళ ప్రసాద్, కొల్లిపర సాగర్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్, పిల్లి సత్యానందం తదితరులు కలిసి బత్తుల సుబ్బారావు కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.



# అంగన్వాడీలకు కనీస వేతనం 26వేలు అమలు చేయాలి...

- రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలి
- యాప్ ల భారం తగ్గించాలి......
- మైలవరం సిడిపిఓ కార్యాలయంలో ముందు ధర్నా, కేంద్ర బడ్జెట్ కాపీలు దగ్ధం, సిడిపిఓ పుష్పలత కివినతి పత్రం అందించడం జరిగింది
- ఈ సందర్భంగాసీఐటీయూ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్,
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ








**మైలవరం,ఫిబ్రవరి: 4( లక్ష్యం ప్రతినిధి )**

మైలవరం అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీస్ వద్ద అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ కేంద్ర బడ్జెట్ లో జరిగిన అన్యాయానికి, రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి మూడోసారి వచ్చిన తర్వాత కూడా ఒక్కసారి కూడా అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, నిన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్లో శిశు సంక్షేమ శాఖ ప్రస్థానం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు, అంగన్వాడి కార్యకర్తలు కనీస వేతనం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు, చాలీచాలని జీతాలు తో కుటుంబాలు గడిచే పరిస్థితి లేదు అని వాపోయారు, కూటమి అధికారంలోకి వస్తే కేంద్ర ప్రభుత్వంతో కలిసి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు, రెండు సంవత్సరాలు గడిచిన వేతనాల పెంపు ఊసే లేదని అన్నారు, ఈ బడ్జెట్ సమావేశాలలో వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఈనెల 11 నుండి మార్చి 11 వరకు జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచే వరకు దశలవారీగా అంగన్వాడీ కార్యకర్తలు ఉద్యమాలు చేస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ నెల 10 లోపు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేస్తారని, 12వ తేదీ నుండి 20వ తేదీ మధ్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి పోస్టు కార్డుల ఉద్యమం నిర్వహిస్తామని, 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు ప్రాజెక్టు కార్యాలయాల వద్ద నిరాహార దీక్షలు చేపడుతామని తెలిపారు, ఫిబ్రవరి 12వ తేదీ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సమ్మె జరుగుతుందని త్వారా దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడతామని అన్నారు, ప్రభుత్వ తీరును ప్రజల వద్దకు తీసుకెళ్తామని తెలిపారు,

ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లు, మినీ వర్కర్స్ అందరూ పాల్గొంటారని అన్నారు, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని, కార్మికవర్గంపై బానిసత్వాన్ని రుద్దటానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 లేబర్ కోడ్ తెచ్చింది ఆవేదన వ్యక్తం చేశారు,. లేబర్ కోడ్ రద్దు చేయాలని, కనీస వేతనం కనీస వేతనం అమలు చేయాలని, కార్మిక హక్కులు కాపాడాలని, ఉపాధి హామీ చట్టం మార్పును ఉపసంహరించుకొని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, రైతు పండించిన పంట గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు,ఈ సందర్భంగా తెలిపారు...సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్

ఈ కార్యక్రమంలో మైలవరం ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఆర్ వి పుష్పకుమారి, సిహెచ్ శారద కుమారి, మాణిక్యం, ఎల్ పద్మ, రమాదేవి, రాజేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు,

# బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించండి




**గుంటూరు ఫిబ్రవరి 4 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో న్యాయవాదుల భద్రత, భవిష్యత్తు ,సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా, ఆంధ్ర బార్ కౌన్సిల్ కుపోటీ చేస్తున్న తనను 13 వ తారీకు జరిగే ఎన్నికల్లో 73వ నెంబర్ కుఓటు వేసి గెలిపించాలని డాక్టర్ రాజారావు కోరారు. బుధవారం అరండల్ పేటలోని హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ నేతలు మేడ శ్రీనివాస్, అవధానం హరి తదితరులతో కలిసి మాట్లాడారు .గత రెండు దశాబ్దాలుగా న్యాయవాదుల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నట్లు ప్రకటించారు .ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ కు జరుగుతున్న ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లో తన 73వ నెంబర్కు ఓటు వేసి న్యాయవాదులందరూ గెలిపించాలని అభ్యర్థించారు. న్యాయవాదులకు అవసరమైన భద్రత చట్టాలను ,సంక్షేమ చర్యలను, అలాగే వివిధ సమస్యలు ,సాధకబాధలు వరిష్కరించే సత్తా తనకు ఉందన్నారు. ఇప్పటికే అసోసియేషన్ అధ్యక్షునిగా విశేష సేవా కార్యక్రమాలను చేపట్టానని తెలిపారు. భవిష్యత్తులో తనను గెలిపిస్తే న్యాయవాదులకు సమగ్ర సంక్షేమ చట్టాలు, భద్రతా చట్టాలు ,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని డాక్టర్ రాజారావు వివరించారు.

# కేంద్ర బడ్జెట్ కార్పొరేట్‌కు అనుకూలం.. కార్మికులకు వ్యతిరేకం: అంగన్వాడీలతో సీఐటీయూ నిరసన



**లంకెలపాలెం పరవాడ (లక్ష్యం న్యూస్ ): ఫిబ్రవరి 4 :**

ప్రజా వ్యతిరేక, కార్మికఉద్యోగ వర్గాలకు నష్టం కలిగించే కేంద్ర బడ్జెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు బుధవారం పరవాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను లంకెలపాలెం పరవాడ రహదారి పై దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 53 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లో కార్మిక వర్గానికి పూర్తిగా మొండి చేయి చూపిందని విమర్శించారు. కార్మికుల వేతనాల పెంపుపై ఎలాంటి ప్రస్తావన లేదని, ఐసీడీఎస్‌కు నిధులు పెంచకపోవడం వల్ల అంగన్వాడీ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కోతలు విధించడం వల్ల కార్మికులు, పేద వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. మరోవైపు పెట్టుబడిదారులకు, సంపన్న వర్గాలకు భారీ రాయితీలు కల్పిస్తూ, వ్యవసాయం మరియు గ్రామీణ ఉపాధి రంగాలను ఈ బడ్జెట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని గని శెట్టి ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీల లాభాలకే ప్రాధాన్యం ఇచ్చిన ఈ బడ్జెట్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కార్పొరేట్ బడ్జెట్‌గా మారిందని పేర్కొన్నారు. అందుకే ఈ బడ్జెట్‌ను ప్రజలంతా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సీహెచ్ దేవి, కే. రమణి, సుజాత, అరుణ, పార్వతి, వర వెంకటి, ఆర్.వి. తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి లో జరిగే "చలో బీసీల ఆత్మగౌరవ సభ" కార్యక్రమానికి జయప్రదం చేయండి

## - మైలవరం నియోజకవర్గ బిసి నాయకులు

**కొండపల్లి, ఫిబ్రవరి :4 (లక్ష్యం ప్రతినిధి)**

రేపు ఉదయం 10 గంటలకు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బ్యాంకు సెంటర్ నందు గల ఆంధ్ర పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో జరిగే "చలో బీసీల ఆత్మగౌరవ సభ" లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిసి సోదర, సోదరిమణులు పాల్గొనాలని మైలవరం నియోజకవర్గ బిసి నాయకులు కోరారు, బిసిలు అంతా ఏకమై వేలాది గా హలో బిసి చలో కొండపల్లి అంటూ తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా కొండపల్లి లో "చలో బీసీల ఆత్మగౌరవ సభ" పోస్టర్ ను రిలీజ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు, కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ ధరణికోట విజయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పజ్జూరు రవి



కుమార్ (వెంకయ్య), రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, మైలవరం నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు, కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, మైలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జొనిబొయిన గోపాలస్వామి, వేముల బాబు, జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యూరు చంద్రశేఖర్, జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్, కొండపల్లి మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పుతల గోపాలరావు, మైలవరం తెలుగు యువత ఉపాధ్యక్షులు ఉప్పు రాజగోపాల్, కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు బాడిశ నాగరాజు, పద్మశాలి సంఘం నాయకులు అందే చిట్టిబాబు, శాలివాహన సంఘం ప్రధాన కార్యదర్శి బాడిశ కోటేశ్వరరావు, బిసి ముదిరాజ్ సంఘం నాయకులు బుస్సు కోటేశ్వరరావు, భయ్య రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై పెందుర్తి పోలీసుల ఉక్కుపాదం 3 కిలోల గంజాయి స్వాధీనం, రెండు వాహనాల సీజ్

## పెందుర్తి పోలీసుల ఆపరేషన్‌లో ఆరుగురు అరెస్ట్"

**పెందుర్తి (లక్ష్యం న్యూస్)**

విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వెస్ట్ సబ్ డివిజన్ సహాయ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో పెందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కెవి సతీష్ కుమార్ సూచనలతో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.అరకు ప్రాంతం నుంచి విశాఖపట్నం వైపు అక్రమంగా గంజాయి రవాణా జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పెందుర్తి సరిపల్లి చెక్‌పోస్ట్ సమీపంలో మధ్యవర్తుల సమక్షంలో వాహన తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న మహీంద్రా బొలెరో ప్రయాణికుల వాహనం నంబరు ఒడిశా 10 వై 4401 అలాగే హీరో సూపర్ స్ప్లెండర్ ద్విచక్ర వాహనం నంబరు ఒడిశా 30 బి 6532గా గుర్తించి తనిఖీ చేశారు.వాహనాల్లో గంజాయి తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లాకు చెందిన కర్మబీర




పాంగి (26), భబాని ఖిల్లా (32), లక్ష్మణ్ ఖోరా (44), బలరామ్ ఖిముండి (32), గోబర్ధన దలై (32) అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కిముడు లక్ష్మణరావు (27)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి రెండు ప్యాకెట్లలో తరలిస్తున్న మొత్తం 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన గంజాయిని తూకం వేయగా ఆకులు కొమ్మలు గింజలతో కూడిన నిషేధిత మాదక ద్రవ్యంగా నిర్ధారించారు.గంజాయి రవాణాకు ఉపయోగించిన పై రెండు వాహనాలతో పాటు ఒప్పో వివో సామ్‌సంగ్ వన్‌ప్లస్ రియల్‌మీ కంపెనీలకు చెందిన 6 మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై నిందితులపై మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిల్వ విక్రయాలపై పోలీసుల కఠిన చర్యలు కొనసాగుతాయని ఇటువంటి నేరాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో కొత్త జోష్




**గడ్డ పోతారం , జనవరి 04 (లక్ష్యం ప్రతినిధి):**

జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం ఉత్కంఠగా మారింది. బుధవారం వివిధ రాజకీయ పార్టీల నుంచి కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేయడంతో ఎన్నికల సందడి మరింత ఉద్ధృతమైంది.గ్రామ గ్రామాన ఎన్నికల హడావిడి నెలకొనగా, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, జనసేన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఊరూరా జెండాలు, నినాదాలతో ప్రచారం జోరుగా సాగుతుండగా, మరోవైపు స్వతంత్ర అభ్యర్థుల హంగామా కూడా అంతా ఇంతా కాదు. ప్రతి వీధి, ప్రతి కాలనీ ఎన్నికల రంగుతో కళకళలాడుతోంది.గడ్డపోతారం మున్సిపల్‌లో మొత్తం 18 వార్డులకు గాను బరిలో ఉన్న అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లి ఓటర్లను నేరుగా కలుస్తూ తమ హామీలను వినిపిస్తున్నారు."మీ కాలనీ అభివృద్ధి మా బాధ్యత","మీ సమస్యల పరిష్కారమే మా లక్ష్యం","ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ తలరాతలు మార్చేస్తాం"అంటూ ఓటర్లను బుజ్జగిస్తూ విశ్వాసం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు.

ఇప్పటివరకు గ్రామపంచాయతీగా ఉన్న గడ్డపోతారం, ఇప్పుడు నూతనంగా మున్సిపల్‌గా అవతరించిన నేపథ్యంలో, పట్టణానికి కొత్త రూపకల్పన అవసరమని అభ్యర్థులు చెబుతున్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, కాలనీల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇస్తున్నారు."గడ్డపోతారాన్ని ఆదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దాలంటే మా కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి" అంటూ అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.మొత్తానికి గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికలు అభివృద్ధి నినాదాలతో, పోటీ ఉత్కంఠతో కొత్త జోష్‌ను సంతరించుకున్నాయి.

# యల్ .బి.ఆర్.సి.ఇ అధ్యాపకుల మరియు విద్యార్థుల ప్రతిభ

**మైలవరం,ఫిబ్రవరి: 4( లక్ష్యం ప్రతినిధి)**

ఐ.ఐ.టి లు మరియు ఐ.ఐ.యస్.సి కలిసి యన్.పి.టి.ఇ.యల్ (NPTEL) సంస్థ ను ప్రారంభించారు. దీని ద్వారా వారు ఆన్ లైన్ లో అనేక కోర్సులను (MOOCs, Massive Open Online Course) ప్రవేశ పెట్టినారు. ఆన్ లైన్ ద్వారా పరీక్ష లు నిర్వహిస్తూ ఉత్తీర్ణులకు ధ్రువ పత్రములు అంద చేయు చున్నారు. ఈ ధ్రువ పత్రములకు ఉద్యోగ సమయంలో ప్రాధాన్యత కల్పించడమైనది. దీని ద్వారా నాలెడ్జ్ మరియు నైపుణ్యంను వృద్ధి చేసుకొనవచ్చును. యన్.పి.టి.ఇ.యల్ సంస్థ తో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వారు అవగాహన ఒప్పందం ను కుదుర్చుకొని, పరస్పరం మద్దతు చేసుకొనుచు వనరులను ఉపయోగించుకొని ఒకరి ద్వారా మరొకరు ఆయా కోర్సులలో నైపుణ్యంను పెంచుకోనుచున్నారు.




యన్.పి.టి.ఇ.యల్ (NPTEL) వారు 2025 అక్టోబర్ 25,26,27 వ తేదిలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరిక్షలలో అధ్యాపకుల మరియు విద్యార్థుల ప్రతిభా పాటవాలకు గాను LBRCE NPTEL Local Chapter కు యాక్టివ్ లోకల్ చాప్టర్ కు కు(ఆల్ ఇండియాలో 100 - 200 బ్యాండ్ లో) "A" గ్రేడ్ యన్.పి.టి.ఇ .యల్ వారు ఇచ్చినారు. వివిధ విభాగముల అధ్యాపకులు మరియు విద్యార్థులు 1737 మంది ఉత్తీర్ణులై అందులో 13 మందికి టాపర్ లు గా, 12 మందికి (ఎలైట్ + గోల్డ్), 171 మందికి (ఎలైట్ + సిల్వర్ ), 832 మందికి (ఎలైట్), 722 మందికి ధ్రువ పత్రములు పొందినారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి డీన్స్, మరియు LBRCE NPTEL Local Chapter స్పోక్ శ్రీ.జె.వి.పవన్ చంద్, ఈ.ఈ.ఈ, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అభినందించారు.

# అక్రిడిటేషన్ వచ్చే వరకు పోరాటం ఆస్కాని మారుతి సాగర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 04 ( లక్ష్యం ప్రతినిధి )**

కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే వరకు తమ యూనియన్ పోరాటం కొనసాగిస్తుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఖజెజీ 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. బుధవారం సూరారం ప్రెస్ క్లబ్ భవనంలో కుత్బుల్లాపూర్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుగ్రీవుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మారుతి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇప్పించగలిగామని ఆయన గుర్తు చేశారు. 103 జీవో వచ్చినప్పటికీ కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, వారికి న్యాయం జరిగే వరకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో ఎన్ని యూనియన్లు ఉన్నప్పటికీ, ప్రెస్ క్లబ్ భవనం అనేది జర్నలిస్టులందరి ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు వర్తించేలా, మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు శివాజ్, ఉద్దండాపురం వెంకటేష్ గౌడ్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, సందీప్, శివ, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో-కన్వీనర్ ఉదయ్‌తో పాటు పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎన్.ఏ.డికాకాని నగర్ ఆర్.ఓ.బి పనులను వేగవంతం చేయండి

## : ప్రభుత్వ విప్ గణబాబు

**పశ్చిమ నియోజకవర్గం (లక్ష్యం న్యూస్ ) :**

ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు విశాఖపట్నం నగరంలోని ఎన్.ఏ.డికాకాని నగర్ ఆర్.ఓ.బి (రోడ్ ఓవర్ బ్రిడ్జ్) పనులను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పురోగతిని సమగ్రంగా సమీక్షించిన అనంతరం, బ్రిడ్జ్‌ను వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తొలగేలా



సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆయన



ఆదేశించారు.

# బాపట్ల కు ప్రథమ స్థానం సాధించాలి - కలెక్టర్

## ఏడాదిలోగా అభివృద్ధి పనులన్నీ ముగించాలి



**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్:**
జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులన్నీ ఏడాదిలోగా ముగించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆలోచనలకు తగినట్లుగా అభివృద్ధి కొరకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఎన్ హెచ్ ఏ, ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులపై సంబంధితశాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. అభివృద్ధిలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మీ ముందున్న లక్ష్యాలను చేరుకునేలా అధికారులు మీ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. అవిశ్రాంతంగా పనిచేస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలలో పురోగతిని సాధించగలమన్నారు. మీ ముందున్న లక్ష్యాలను వేగంగా చేరుకోగలిగితే బాపట్ల అన్ని రంగాలలో అభివృద్ధిలోకి వస్తుందన్నారు. స్వర్ణ బాపట్ల పేరుతో వెబ్ సైట్ ను రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. వివరాలను త్వరిత ప్రకటిస్తామన్నారు.
రహదారుల నిర్మాణం, మరమ్మతులు పూర్తయితే ప్రజా రవాణా మెరుగుపడుతుందని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయ, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందన్నారు. తద్వారా ఆర్థిక వనరులు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని ఆర్ అండ్ బి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా తీర ప్రాంతాలను అనుసంధానిస్తూ నిర్మిస్తున్న రహదారులు, మరమ్మతులు చేస్తున్న వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణం లక్ష్యంతో పనులు ముందుకు సాగాలన్నారు. సాస్కి పథకం కింద జీవో నెంబర్ 531తో జిల్లాకు మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రూ.రెండు కోట్లతో బాపట్ల-పెదనందిపాడు రహదారిని, రూ.రెండు కోట్లతో బాపట్ల-చీరాల రహదారిని, రూ. 1.50కోట్లతో తెనాలి-చందోలు రహదారిని, రూ.5.30 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. రూ.4.33 కోట్లతో కర్లపాలెం-గణపవరం, గణపవరం-పెద్దపులుగువారిపాలెం రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.ఒకు కోట్లతో మాచవరం-అల్లూరు, రూ.ఒక కోటితో తెనాలి-చందోలు, రూ.మూడు కోట్లతో చందోలు-నిజాంపట్నం, రూ.నాలుగు కోట్లతో బ్రాహ్మణకోడూరు-భట్టిప్రోలు, రూ.2.50 కోట్లతో కుడిపూడి-గోవాడ, రూ.మూడు కోట్లతో బాపట్ల-పర్చూరు, రూ.2.20 కోట్లతో బాపట్ల-పాండురంగాపురం, రూ.2.20 కోట్లతో కంకటపాలెం-మురుకొండపాడు రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. అలాగే వాల్తేరు-జువ్వలపాలెం, రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి అధికారులు డీఈలు నళిని, అరుణకుమారి, రాజేష్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# APSSDC డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు

**డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSS-DC) నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తోంది**

**మైలవరం,ఫిబ్రవరి: 4( లక్ష్యం ప్రతినిధి )**
మైలవరం పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల మైలవరం నందు SSC 10+2 డిగ్రీ ఆపైన అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రత్యేకంగా రెండు నెలల పాటు Domestic Biometric Data Operator కోర్సును రెండు నెలలు పాటు ఉచిత శిక్షణ కొరకు తేదీ 09-02 -2026 (సోమవారం) లోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం ఈ కోర్సుకు ఎంపికైన విద్యార్థులకు డేటా ఎంట్రీ కోర్సులలో ప్రత్యేక శిక్షణ సౌకర్యం కల్పిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు మరియు లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రంగారావు తెలియజేశారు శిక్షణ అనంతరం ప్రాముఖ్యత సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు కావున ఆసక్తి కలిగిన అర్హత కల నిరుద్యోగ యువతీ యువకులకు తేదీ 26 -01- 2026 లోపు నమోదు చేసుకోవాల్సిందిగా మరియు కోర్సు పూర్తిచేసి అభ్యర్థులకు ధృవపత్రాలను అందజేస్తామన్నారు కార్యక్రమంలో భాగంగా అభ్యర్థులు పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, ఇమెయిల్ ఐడి, మొబైల్ నెంబర్ డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి డిగ్రీ కళాశాల మైలవరం నందు ఉదయం 10 గంటలకు సంప్రదించాలన్నారు పూర్తి వివరాలకు 8247766718 , 9502757755 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు
# పరిశీలించిన ఆర్. జె. సి చంద్రశేఖర ఆజాద్



**పెదకాకాని, జనవరి 4. లక్ష్యం న్యూస్ :**
పెదకాకానిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో త్వరలో జరగనున్న మహాశివరాత్రి ఏర్పాట్లను ఆర్ జె సి చంద్రశేఖర ఆజాద్ బుధవారం ఉదయం ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తో కలిసి దేవస్థానంలో ఏర్పాటు చేస్తున్న శివరాత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను తాగునీరు మజ్జిగ పాలు సరఫరా పాయింట్లను పరిశీలించారు. మహాశివరాత్రి రోజున తెల్లవారుజామున మూడు గంటల నుండి భక్తులకు సాధారణ దర్శనాలు అందుబాటులోకి రావాలని ప్రతి భక్తులకి స్వామివారి దర్శనం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వీఐపీలు స్వామివారి దర్శనానికి వచ్చిన సమయంలో తగు ఏర్పాటు చేయాలని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ కు తెలిపారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని ఆర్ జె సి సూచించినట్లు లీలా కుమార్ తెలిపారు

# ఆర్జీలపై రాయవరంలో రెవిన్యూ అధికారులు విచారణ



రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్ కిరణ్‌కుమార్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో మండలంలోని రాయవరం గ్రామానికి సంబంధించిన ఆర్జీలపై బుధవారం అధికారులు పరిశీలన చేపట్టారు. గ్రామానికి చెందిన గాలి గణేష్, పినపాటి ప్రవీణ్ కుమార్, కడియం వెంకట లక్ష్మీ నరసింహారావు ఇచ్చిన ఆర్జీలను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మాచర్ల తహశీల్దార్ కిరణ్‌కుమార్, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, రాయవరం గ్రామ రెవిన్యూ అధికారి కలిసి రాయవరం గ్రామాన్ని సందర్శించి, ఆర్జీలకు సంబంధించిన భూమి వివరాలు, స్థల పరిస్థితులను పరిశీలించారు. సంబంధిత పత్రాలు, భూ సరిహద్దులు తదితర సమాచారం సేకరించి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపడుతున్న రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం ఉపయోగపడుతుందని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వేలు పెట్టడానికే ఆలోచించే సమస్యలలో జగన్ ఏకంగా కాలు పెట్టాడు ప్రత్తిపాటి

- భూ రక్ష పేరుతో ప్రజలభూముల భక్షణకు ప్రయత్నించాడు.
- జగన్ సృష్టించిన భూ సమస్యలు పల్లెల్లో కొట్లాటకు దారితీశాయి.
- చిన్న అక్షరం కూడా తప్పులేని పాసుపుస్తకాలు ప్రతి రైతుకు అందించేవరకు సమస్యను ముఖ్యమంత్రి విడిచిపెట్టరు.
- గణపవరం, సాతులూరు రైతులకు ప్రభుత్వ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 04, (లక్ష్యం న్యూస్)**
దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని పెద్ద తప్పు గతంలో జగన్ చేశాడని, సున్నితమైన ప్రజల భూముల సమస్యలో వేలుపెట్టాలంటేనే ఎవరైనా వెనుకాడతారని, అలాంటిది జగన్ ఏకంగా కాలు పెట్టి,భూ రక్ష పేరుతో ప్రజల భూముల భక్షణకు ప్రయత్నించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన నాదెండ్ల మండలం గణపవరం, సాతులూరు గ్రామాల్లో కూటమిప్రభుత్వం రాజముద్రతో ముద్రింపచేసిన పట్టాదారు పాసుపుస్తకాలను కూటమినాయకులు, రెవెన్యూ అధికారులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

**జగన్ సమస్యవల్ల ఐక్యంగా ఉండే గ్రామాల్లో కొట్లాటలు ప్రారంభమయ్యాయి**
చిన్న అక్షరం కూడా తప్పులేని సమగ్ర సమాచారంతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అర్హులైన ప్రతి రైతుకు అందించేవరకు ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు అంత తేలిగ్గా విడిచిపెట్టరని ఈ సందర్భంగా ప్రత్తిపాటిచెప్పారు. జగన్ భూ రక్ష సమగ్ర సర్వే పేరుతో రైతుల భూముల గట్లు, హద్దురాళ్లు, అడంగల్ మ్యాపులు, భూవివరాలు అన్నీ మార్చేయించాడని, వైసీపీనేతలు ఇష్టానుసారం భూముల హద్దులు మార్చి రైతుల్ని ఇబ్బందులకు గురిచేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ సృష్టించిన సమస్యవల్ల ఐక్యంగా ఉండే గ్రామస్తులు.. తమలో తామే కొట్లాడుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రజల ఆస్తుల మధ్య జగన్ రాజేసిన చిచ్చును సరిచేయడానికి కూటమిప్రభుత్వం ఇప్పటికీ ఎన్నో కష్టాలు ఎదుర్కుంటోంద న్నారు. రైతుల సమక్షంలోనే భూ సర్వే చేయాలని, భూమి హద్దుదారులందరి సమ్మతి తెలియచేశాకే, భూ యజమానికి ఎలాంటి తప్పులులేని పట్టాదారు పాసుపుస్తకాలు అందచేయాలని ప్రభుత్వం ఇప్పటికే జీవోకూడా జారీచేసిందని ప్రత్తిపాటి వివరించారు.

**భూ సమస్యలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు**
రైతులెవరూ తమ భూ సమస్యలపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్న ప్రత్తిపాటి, గణపవరం గ్రామ పరిధిలో 1326 పాసు పుస్తకాలకు గాను అధికారులు 1256 పుస్తకాలు పంపిణీ చేశారన్నారు. పాసుపుస్తకాలు పొందిన ప్రతి ఒక్కరూ ఎలాంటి తప్పులు గుర్తించినా, వెంటనే రెవెన్యూ సిబ్బందికి తెలియచేసి, సమస్య పరిష్కారానికి వారికి సహకరించాలని ప్రత్తిపాటి సూచించారు. రైతుల ఆవేదనను గ్రహించి రెవెన్యూ యంత్రాంగం భూ సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు వేగంగా దృష్టి పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత,టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, ఎమ్మార్వో కుటుంబ రావు, సొసైటీ చైర్మన్ శేషయ్య, నాయకులు కెల్లంపల్లి ఆచయ్య, నర్నే కోటయ్య స్వామి, ఉప సర్పంచి నార్నె సరవయ్య గ్రామ నాయకులు టీడీపీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# అరాచకం విధ్వంసంతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలన్నదే జగన్ వ్యూహం ప్రత్తిపాటి

- దానిలో భాగంగానే జగన్ తన పార్టీ శ్రేణుల్ని రెచ్చగొట్టే మాటలు, చర్యల దిశగా ప్రోత్సహిస్తున్నారు.
- జగన్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు తాను చేపట్టిన అభివృద్ధి యజ్ఞాన్ని ఆపరు.
- రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న మంత్రి లోకేశ్ సంకల్పాన్ని జగన్ కుట్రలు నీరుగార్చలేవు.
- ఆర్టీసీ డిపో ప్రాంగణంలో రూ.50 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 4 (లక్ష్యం న్యూస్)**
అరాచకం, విధ్వసంతో రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చి, అంతిమంగా అభివృద్ధికి దూరం చేయాలన్న వ్యూహంలో భాగంగానే జగన్ తన పార్టీ శ్రేణుల్ని రెచ్చగొట్టే చర్యలు, ప్రసంగాల దిశగా ప్రోత్సహిస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో రూ.50లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది, ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**అరాచకం విధ్వసంతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలన్నదే జగన్ వ్యూహం**
ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో తలపెట్టిన రాష్ట్ర అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకొని, రాష్ట్రంలో విధ్వంసం, అరాచకం సృష్టించాలన్నదే జగన్ వ్యూహమని, పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలన్న కుట్రలో భాగంగానే మాజీముఖ్యమంత్రి తన పార్టీ శ్రేణుల్ని విద్వేషపూరిత ప్రసంగాలు, మాటల దిశగా రెచ్చగొడుతున్నాడని మాజీమంత్రి వివరించారు.సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న నాయకుడు, 4వసారి ముఖ్యమంత్రి ఉన్న చంద్రబాబును ఉద్దేశించి వాడకూడని భాష వాడేలా తన పార్టీ నాయకుల్ని రెచ్చగొట్టి, వారిద్వారా అశాంతి, అలజడులు రేపితే పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూడరన్నదే జగన్ కుట్ర అని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెంది, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే కూటమిప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని, దాంతో ప్రజలు తనను నమ్మరని, తన దుర్మార్గ రాజకీయాలు సాగవన్న దురాలోచన, దురుద్దేశంతోనే జగన్ రాష్ట్ర విధ్వంసమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రోత్సాహం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన విశ్వసనీయత, విజన్ తో తాను అనుకున్న విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాడని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. జగన్ ఎన్ని ఆటంకాలు, అడ్డంకులు సృష్టించినా చంద్రబాబు లక్ష్యాన్ని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్న మంత్రి లోకేశ్ సంకల్పాన్ని నీరుగార్చలేడని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**ఆర్టీసీ డిపో ప్రాంగణంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఏప్రియల్ నాటికి పూర్తి**

**కావాలి**
పట్టణంలోని ప్రధాన బస్టాండ్ లోని సమస్యల్ని ఆర్టీసీ పూర్వ ఎండీ ద్వారకా తిరుమలరావు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయించారని ప్రత్తిపాటి చెప్పారు. కోరిన వెంటనే నిదులు మంజూరు చేసిన ద్వారకా తిరుమలరావు మంచితనాన్ని ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది గుర్తించాలన్నారు. వర్షం వస్తే నీరు నిలిచి ఆర్టీసీ డిపో చెరువును తలపిస్తోందని, లోతట్టు ప్రాంతమైనందున వర్షపు, బురదనీటితో ప్రయాణికులు, ఆర్టీసి సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించడానికే నేడు సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.50లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులు కాకుండా, ఇంకా అదనంగా చేయాల్సినవి ఉన్నాయని, వాటిని కూడా త్వరలోనే కార్యరూపం దాల్చేలా చూస్తామని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పుడు ప్రారంభించిన పనులు ఏప్రియల్ నాటికి పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించినట్టు ఆయన చెప్పారు. మంచి ప్రభుత్వముంటేనే ఆర్టీసీ సంస్థకు, ఉద్యోగులకు మంచి భవిష్యత్ ఉంటుందని, స్థానిక ఆర్టీసీ డిపో ఆదాయం పెంపుపై అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఖాళీగా ఉన్న స్థలాలపై ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆర్టీసీ యూనియన్లు ఎన్ని ఉన్నా సంస్థ బలోపేతం మనుగడే అందరి ప్రధాన లక్ష్యం కావాలన్నారు. రాజకీయాలతో పనిలేకుండా సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత సంతోషమే లక్ష్యంగా అందరూ స్నేహపూర్వకంగా మెలగాలని ప్రత్తిపాటి సూచించారు.
కార్యక్రమంలో జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, ఆర్టీసీ ఈడి నాగేంద్ర ప్రసాద్, ఆర్ఎం అజిత్ కుమారి, ఆర్టీసీ డీఎం యద్దనపూడి వేణు, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణ చంద్రరావు, ఆర్టీసీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, వరప్రసాద్, పావులూరి వెంకటేశ్వరరావు , కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాల్లో విద్యుత్ ప్రభలే ప్రధానాకర్షణ ప్రత్తిపాటి

- కోటప్పకొండ దిగువన 'రియల్' వెంచర్లు ఉంటే విద్యుత్ ప్రభలు నిలపడానికి వీలుకాదు : ప్రత్తిపాటి.
- ప్లాట్లు వేసిన వారితో మాట్లాడి. తొలగించేలా చూడండి : ప్రత్తిపాటి
- కోటప్ప కొండ క్షేత్ర అభివృద్ధి, శివరాత్రి ఉత్సవాలకు అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రి ఆనంను కోరుతున్నా : ప్రత్తిపాటి.
- కోటప్పకొండ తిరునాళ్ల నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు ఆనం, గొట్టిపాటి, చీఫ్ విప్ జీవీతో కలిసి పాల్గొన్న మాజీమంత్రి.



**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 4 (లక్ష్యం న్యూస్)**
కోటప్పకొండ తిరునాళ్లకు విద్యుత్ ప్రభలే ప్రధానాకర్షణ అని, అవి లేని శివరాత్రి ఉత్సవాలను ఊహించుకోవడమే కష్టంగా ఉంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం కోటప్పకొండ శివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కొండపైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పల్నాడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు, నరసరావుపేట, మాచర్ల ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డిల సమక్షంలో, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కోటప్పకొండ ఉత్సవాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి, రోడ్ల నిర్మాణం.. విస్తరణపై మంత్రులు, అధికారులకు ప్రత్తిపాటి విస్పష్టంగా అభిప్రాయాలు తెలియచేశారు.కొండదిగువన విద్యుత్ ప్రభలు నిలిపేందుకు ఇబ్బంది లేకుండా చూడాలని, రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో పొలాలను చదునుచేసి వేసిన ప్లాట్లపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ప్లాట్లు ఉంటే.. విద్యుత్ ప్రభలు నిలపడానికి, వాటిని చూడటానికి భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్లాట్లు వేసిన వారితో మాట్లాడి, ప్రభలకు ఇబ్బంది లేకుండా అధికారులు వాటి తొలగింపుపై దృష్టి పెట్టాలన్నారు. చీకట్లో పాతుడు రాళ్లు, కర్రలు తగిలి భక్తులు ప్రమాదానికి గురయ్యే అవకాశముందన్నారు.

**కోటప్పకొండ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాల్సిందే.**
నరసరావుపేట శాసనసభ్యులు అరవిందబాబుకి, తనకు మంచి సన్నిహిత సంబంధాలున్నాయని మా మైత్రిని ఎవరూ తప్పుగా భావించాల్సిన పనిలేదని ప్రత్తిపాటి తెలిపారు. కోటప్పకొండ ప్రముఖ ఆధ్యాత్మిక శైవక్షేత్రమని, రాష్ట్రవ్యాప్తంగా పేరున్న గొప్ప దేవాలయమని, ఆలయ అభివృద్ధికి శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాల్సిందేనని ప్రత్తిపాటి, మంత్రి ఆనంను కోరారు. కొండవీడు కోట పర్యాటక ప్రదేశమని, దానితో కోటప్పకొండకు పొంతన లేదన్నారు. కోటప్పకొండకు వచ్చే విద్యుత్ ప్రభల్లో 80శాతం చిలకలూరిపేట నియోజకవర్గం నుంచే వస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలను ఘనంగా నిర్వహించున్నామని, అందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం ఇప్పటికే తలమునకలైందన్నారు.

**దొంగలపై నిఘా పెట్టండి**
కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెవెన్యూ, పోలీస్ తదితర విభాగాల యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. శివరాత్రి రోజున బయటి రాష్ట్రాల నుంచి దొంగలు ఎక్కువగా వస్తున్నారని, భక్తుల జేబులు కొట్టేసి, మహిళల బంగారు నగలు కాజేసి రాత్రికి రాత్రే ఉడాయిస్తున్నారని, వారిని గుర్తించడంలో పోలీస్ వారు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రత్తిపాటి జిల్లా ఎస్పీ కృష్ణారావుకు సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు, గ్రంథాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గం ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కోటప్పకొండ దేవస్థాన చైర్మన్, ఈవో, ఆర్డీవో మధులత , వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో రెండో రోజు అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం











**మైలవరం,ఫిబ్రవరి :4 (లక్ష్యం ప్రతినిధి)**
కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న, మై భారత్ (MY Bharat) కార్యక్రమం భాగంగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం (Inter`State Youth Elchange Program) (03-02-2026 నుండి 07-02-2026) ఐదు రోజుల పాటు జరుగనుంది. రెండవ రోజు కార్యక్రమంలో కళాశాల యోగా మాస్టర్, వై మాణిక్యనాల రావు గారు, మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన జరిగే ఉపయోగాల గురుంచి వివరించారు, అనంతరం కేరళ రాష్ట్ర నుండి వచ్చిన యువతతో యోగాసనాలు చేయించారు. ఈ.సి.ఈ, విభాగపు ప్రొఫెసర్ డా.జి.యల్.యన్.మూర్తి ఆంధ్రప్రదేశ్ & కేరళ రాష్ట్రాల భాషల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.కృతి క్లబ్ కో ఆర్డినేటర్ డా.ఎ.ఆది శేషారెడ్డి సాంస్కృతిక మార్పిడి మరియు సాంస్కృతిక ప్రదర్శన అనే అంశాల గురుంచి వివరించారు, కార్యక్రం లో భాగంగా కృతి క్లబ్ విద్యార్థిని, విద్యార్థులు పాటలు మరియు నృత్యాలను ప్రదసించారు. మరియు కేరళ యువత వారియొక్క నృత్యాలను ప్రదర్శించారు. మరియు స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కేరళ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువ అధికారి శ్రీ సుంకర రాము మై భారత్ కోఆర్డినేటర్ వినోద్ , యల్.బి.ఆర్.సి.ఈ కళాశాల అసిస్టెంట్ యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, శ్రీ.శీలం ఉమా మహేశ్వర రెడ్డి మరియు కేరళ రాష్ట్ర విద్యార్థిని, విద్యార్థులు మరియు కళాశాల యన్.యస్.యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# విద్య మనిషికి అభివృద్ధి స్థానం













**మైలవరం,ఫిబ్రవరి: 4( లక్ష్యం ప్రతినిధి)**
సమాజంలో మనిషి ఎదగాలంటే విద్య సమానం అని స్థానిక మండల విద్య కార్యదర్శి బండి రాజు వెల్లడించారు స్థానిక శ్రీ నీలావతి గిరిజన పాఠశాలలో బుధవారం తనిఖీ చేసిన శు భసంత్రంగా ఆయన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు అన్నారు అందుకే ముందు ఆయన ప్రతి తరగతి గదిని స్పందదర్శించి విద్యార్థుల విద్యా స్థాయికి సంస్కృతికి వెల్లడించారు అంతేకాకుండా పాఠశాలలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఉడత లక్ష్మీనారాయణ పాఠశాలకార్యదర్శి రాధా కుమారి ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**పెదకాకాని, జనవరి 4. లక్ష్యం న్యూస్:**
పెదకాకాని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో పెదకాకాని నంబూరు వెనిగండ్ల అగత్వరప్పాడు తక్కెళ్ళపాడు ఉప్పలపాడు గ్రామపంచాయతీల కార్యదర్శులకు మరియు సెంటర్ వేర్ హౌస్ ప్రభుత్వం కార్యాలయాలు పరిశ్రమలు డెక్కన్ టుబాకో ముస్తఫా కంపెనీ బ్యాంకుల లో సమ్మె నోటీసు లు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు వందలాది కార్మిక ఫెడరేషన్లు ఫిబ్రవరి 12న దేశవ్యాపిత సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు రాష్ట్రంలోని కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందని ప్రధానంగా కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం చిన్న పరిశ్రమలను దెబ్బతీసే విధానాలను విడనాడాలని చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహాలు



పెంచాలని రైతులు పండించిన గంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం వివో ఏ వీఆర్ఏ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి పోస్టల్ బిఎస్ఎన్ఎల్ రైల్వే విశాఖ స్టీల్ ప్లాంట్ బొగ్గు గనులు పోస్టులు ప్రైవేటైజేషన్ ఉపసంహరించుకోవాలని గతంలో కార్మికులకు రోజుకు 8 గంటల పని చేయాలి అనే నిబంధన లలో కూటమి ప్రభుత్వం మార్పు చేసి కార్మికులు ఉద్యోగులు 12 గంటలు పని చేయాలి అనే నిబంధన తీసుకువచ్చారని కార్మికులు పరిశ్రమలలో యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా యజమానులకు అనుకూలంగా నిబంధనలు చేశారని కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 7వ తేదీన జిల్లాలో జీపు ప్రచార జాత ఉదయం 10 గంటలకు పెదకాకాని సెంటర్ కు వస్తుందని ఈ నెల 12వ తేదీన జరిగే సమ్మెలో పెద్దకాకాని సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్దనుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు జరిగే ప్రదర్శనలో కార్మికులు కర్షకులు ఉద్యోగులు స్కీం వర్కర్లుపాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల సమన్వయ కమిటీ కన్వీనర్ రాజా రమేష్ కొల్లికొండ ఏడుకొండలు బి బాబురావు ఉల్లంగుల శివయ్య కోటిపల్లి సత్యనారాయణ ఎస్ నీలాంబరం జొన్నల అప్పి రెడ్డి అన్నపరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఇది దేశవ్యాప్తంగా అత్యంత వేగంగా పెరుగుతున్న జబ్బుగా మారింది కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు.





**మచిలీపట్నం ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం నగరంలో మెడికల్ విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించే అవకాశం ఉందని తెలిపారు. ఆధునిక వైద్య సాంకేతికత అందుబాటులోకి రావడంతో క్యాన్సర్ చికిత్స మరింత సులభమైందన్నారు.

కృష్ణా జిల్లాలో క్యాన్సర్ నిర్ధారణ కోసం భరత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ వారి సౌజన్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక బస్సుల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు 2,000 మందికి పరీక్షలు నిర్వహించగా, 110 మందిలో క్యాన్సర్ లక్షణాలు గుర్తించామని, వారిలో 28 మంది పూర్తిస్థాయిలో క్యాన్సర్ బారిన పడినట్లు నిర్ధారించామని తెలిపారు.

ప్రజలందరూ క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలనే లక్ష్యంతోనే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆశాలత, మెడికల్ కాలేజీ వైద్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# నేషనల్ హైవే విస్తరణ పనులను పరిశీలించిన అధికారులు

## స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని సూచన



రోడ్డు విస్తీరణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో పట్టణంలోని అంబేద్కర్ పార్క్ నుండి రాయవరం జంక్షన్ వరకు అధికారుల బృందం బుధవారం పరిశీలన నిర్వహించింది. తహశీల్దార్ కిరణ్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ వేణుబాబు, అర్బన్ సి.ఐ వెంకటరమణ మండల సర్వేయర్ శ్రీనివాసరావులు రోడ్డు మార్జిన్ లో వున్న ఆక్రమణలు పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులు సజావుగా సాగేందుకు రోడ్డుపైకి వచ్చిన ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని అధికారులు వ్యాపారస్తులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డు విస్తరణ చేపడుతున్నందున అందరూ సహకరించాలని కోరారు. అక్రమ నిర్మాణాలు, దుకాణాల విస్తరణలు రహదారి విస్తరణకు అడ్డంకిగా మారుతున్నాయని అధికారులు తెలిపారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, లేకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రోడ్డు విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.

# జాతీయ లోకాదాలత్ విజయవంతానికి సహకరించాలి - ప్రధాన సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్



న్యాయవాదులతో సమావేశమైన జడ్జి శ్రీనివాస కళ్యాణ్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోకాదాలత్‌ను విజయవంతం చేయడానికి న్యాయవాదులు సమిష్టిగా సహకరించాలని మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్, ప్రధాన సివిల్ జడ్జి ఎస్. శ్రీనివాస కళ్యాణ& గారు కోరారు. బుధవారం మాచర్ల ప్రధాన సివిల్ జడ్జి హాలులో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకాదాలత్ ద్వారా పరస్పర అంగీకారంతో ఎక్కువ సంఖ్యలో కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చని తెలిపారు. ప్రజలకు తక్కువ వ్యయంతో, వేగవంతంగా న్యాయం అందించడంలో లోకాదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వచ్చే నెల 14న జరగనున్న జాతీయ లోకాదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు న్యాయవాదులు చురుకుగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై. రమేష్ బాబు, శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు రంగారావు, సత్యనారాయణ రెడ్డి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# వాణిజ్య ఒప్పందం రైతులకు నష్టం - డా. యరమల




మాట్లాడుతున్న ఇన్‌చార్జి యరమల


**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మన ప్రధాని నరేంద్ర మోదీ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని మాచర్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రామచంద్రరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. అమెరికా నుంచి బియ్యం, గోధుమలు, పప్పులు, వంటనూనెలు, పాలు, పాల ఉత్పత్తులు ఎటువంటి పన్నులు లేకుండా సున్నా శాతంతో మనదేశానికి దిగుమతి అయ్యే అవకాశముందని తెలిపారు. దీనివల్ల మాచర్ల ప్రాంత రైతులతో పాటు దేశవ్యాప్తంగా రైతులు పండించే ధాన్యం, గోధుమలు, పప్పులు, మొక్కజొన్న, పాల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర లభించకుండా పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా నుంచి తక్కువ ధరలకు దిగుమతులు పెరిగితే స్థానిక వ్యవసాయం దెబ్బతింటుందని అన్నారు. రాబోయే రోజుల్లో రైతులు, రైతు కూలీలు ఆందోళనలకు దిగే పరిస్థితి ఏర్పడవచ్చని పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇతర అనుబంధ పార్టీలతో కలిసి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో దుర్గి మండల అధ్యక్షుడు చిమట వెంకటేశ్వర్లు, రెంటచింతల మండల అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు, మైనార్టీ అధ్యక్షుడు షైక్ షకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం వ్యాపారులు నాయుడుపేట ఏఎంసి అభివృద్ధికి సహకరించాలి. ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట )ఫిబ్రవరి-04**
తిరుపతి జిల్లా నాయుడుపేటధాన్యం వ్యాపారులు నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకరించాలని ఏ ఏం సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. బుధవారం ఏఎంసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం వ్యాపారులు రెండు శాతం మార్కెట్ ఫీజును కచ్చితంగా చెల్లించి,ఏఎంసి అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ధాన్యం వ్యాపారులు అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని సానుకూలంగా తెలియజేశారు.ధాన్యం వ్యాపారులు మార్కెట్ ఫీజు చెల్లించేందుకు వీలుగా నాయుడుపేట స్టేట్ బ్యాంక్ వారితో మాట్లాడి క్యూ ఆర్ మిషన్ ను ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఏఎంసి సెక్రటరీ ప్రసాద్ రెడ్డి,అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి అన్న ప్రసాదానికి రు.12,016 వితరణ అందజేసినద నాగరాజు దీప్తి ఐశ్వర్య.



**తెనాలి, ఫిబ్రవరి, 4( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని సంగం జార్లమూడి గ్రామంలోని శ్రీ సంగమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 15, 16 తేదీల్లో జరగబోవు మహాశివరాత్రి మరియు రథోత్సవ సందర్భంగా విచ్చేసే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.సంగమేశ్వర స్వామి స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వితరణ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా నాగరాజు దీప్తి ఐశ్వర్య, సంగమేశ్వర స్వామి సిమ్మర్స్ అసోసియేషన్ నాయకులు ఆళ్ళ మురళీధర్ కి సభ్యులు రావి రాంబాబు చేతుల మీదగా ఆలయ ప్రాంగణంలో 12,016 రూపాయలు నాగరాజు దీప్తి ఐశ్వర్య బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అలెగ్జాండర్, రావి మణి, ఆలయ పూజారి, రావి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో సీసీ రోడ్ల పనులు ప్రారంబం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
పట్టణంలోని 9వ వార్డు కోడెల శివ ప్రసాద్ కాలనీలో సీసీ రోడ్ల పనులను మున్సిపల్ కమీషనర్ వేణుబాబు,రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా కాలనీ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వజ్రం నాయక్, పార్టీ బూత్ ఇంచార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్‌లో రాణించిన హైమావతికి సన్మానం


హైమావతిని సన్మానించిన తహశీల్దార్ కిరణ్‌కుమార్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మాచర్లకు చెందిన కందుకూరి హైమావతిని తహసీల్దార్ కిరణ్ కుమార్, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవింద రెడ్డి బుధవారం సన్మానించారు. హైమావతి ప్రస్తుతం మాచర్లలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతోంది. జనవరి 27న పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో 21వ స్థానం సాధించినట్లు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. హైమావతి గతంలో స్టేట్ జూనియర్ విభాగంలో రజత పతకం, స్టేట్ సీనియర్ విభాగంలో స్వర్ణ పతకం, ఇంటర్ యూనివర్సిటీ సౌత్ వెస్ట్ జోన్ పోటీల్లో కాంస్య పతకం సాధించింది. ఒలింపిక్స్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పతకం సాధించడమే తన లక్ష్యమని హైమావతి పేర్కొంది. ఇందుకోసం హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ అవసరమైందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున దాతలు సహాయం చేయాలని కోరింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ హైమావతి విజయాలు ప్రశంసనీయమని, ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న సహాయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.

## వైసీపీ నేతల దౌర్జన్య వ్యాఖ్యలకు గట్టిగా హెచ్చరించిన చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం మహిళలు



**చిలకలూరిపేట,ఫిబ్రవరి - 04 (లక్ష్యం న్యూస్)**
నియోజకవర్గంలో వైసీపీ నేతలు ఇటీవల చేస్తున్న అనుచిత, అహంకారపూరిత వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ వీర మహిళలు తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా అంబటి రాంబాబు ఘటనకు సంబంధించిన పరిణామాలు, అలాగే విడదల రజినీ మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని ఏకవచనంతో సంబోధించడం వారి సంస్కారహీనతకు నిదర్శనమని మహిళలు మండిపడ్డారు.
ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ముందుగా వైసీపీ నేతలు తమ అసమర్థ పాలనను, అవినీతి పాలనను గుర్తు చేసుకోవాలి. ప్రజలు ఎందుకు ఛీ కొట్టారో, ఎందుకు అధికారాన్ని త్రోసిపుచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. చిలకలూరిపేట ప్రజలు మీను బహిరంగంగా తిరస్కరించి నియోజకవర్గం నుంచి బదిలీ చేశారన్న సంగతి మర్చిపోవద్దు అని హెచ్చరించారు.
నియోజకవర్గం నుంచి ప్రజల ఆగ్రహంతో బయటకు పంపబడిన నాయకులు మళ్లీ ఇక్కడ పోటీ చేస్తే ప్రజలు ఎలా గుణపాఠం చెబుతారో వారికి బాగా తెలుసునని అన్నారు. ప్రజల చేతిలో ఓడిపోయిన వారు, ప్రజాభిమానం పొందిన మా నాయకుడు పుల్లారావు స్థాయిలో మాట్లాడే అర్హతే లేదని స్పష్టం చేశారు. పుల్లారావు చిలకలూరిపేట అభివృద్ధికి అంకితభావంతో పని చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని, అలాంటి నాయకుడిని తక్కువ చేసి మాట్లాడడం వైసీపీ నేతల నీచ రాజకీయానికి పరాకాష్ట అని మహిళలు ఆరోపించారు.
ఇకపై మా నాయకులపై, పార్టీపై అసభ్య పదజాలంతో దాడులు చేస్తే ఊరుకోబోమని, అవసరమైతే రోడ్డెక్కి పోరాడతామని, ప్రజల మద్దతుతో గట్టిగా సమాధానం ఇస్తామని తెలుగుదేశం పార్టీ మహిళలు హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు మిరియాల రత్నకుమారి, జరీనా సుల్తానా, అమరా రమాదేవి, అద్దంకి అనిత బాయి, కూనల ప్రేమీలా, యాదాల సుజాత, పోపూరి లక్ష్మి,పాములపాటి శివకుమారి, కొత్త కుమారి, జంగా సుజాత,కంచర్ల కరుణ,రాయని హరిత, కనమర్లపుడి లక్ష్మి తిరుమల, అనంత వీరకుమారి, చెన్నంశెట్టి పద్మ,అరేకట్ల త్రివేణి,నల్లమోతు ఉదయలక్ష్మి,ఫాతిమా, తెప్పలి కాసులమ్మ,వనిత బాయి,సుభాషిణి, కనికరం, తులసమ్మ, అఖిల బాయి, బిబి జాన్, దుర్గ బాయి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులలను తీవ్ర నిరాశకు గురిచేసిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్
## గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్




**చిలకలూరిపేట ఫిబ్రవరి - 04 (లక్ష్యం న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో గిరిజన ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు.నర్సరావు పేట సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ దేశ జనాభాలో 8.8 శాతం ఉన్న గిరిజనులకు కేవలం 02 శాతం నిధులు రూ.53.47 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన గిరిజనులకు రూ.4,70,563 5 2కోట్ల రుణం కేటాయించాలి.కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో మొత్తం రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్లో రాజ్యాంగం ప్రకారం రిజర్వుడు కులాలకు వారి జనాభా నిష్పత్తి మేరకు వాటాను కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా ఆలోచన చేసి కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.ప్రస్తుతం దేశంలో గిరిజనుల జనాభా సుమారు 8.8 శాతంగా ఉండగా వారి వాటా ప్రకారం కనీసం రూ.4,70,563 కోట్ల వరకు కేంద్ర బడ్జెట్లో నిధులను కేటాయించాల్సి ఉంది.అయితే 2024--25 బడ్జెట్లో కేవలం రూ.14,925 కోట్లు, 2025--26 సంవత్సరంలో రు.4101 కోట్లు తగ్గించి రూ.10,824 కోట్లతో సరి పెట్టారు.ఈ విధంగా అయితే గిరిజన ప్రజలకు న్యాయం జరగదు అన్నారు. దీనిపై కూటమిలో ఉన్నటువంటి గిరిజన నేతలు మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బి.రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగనోట్లు ముద్రిస్తున్న ముఠాకు చెక్ పెట్టిన పోలీసులు



**- జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియా సమావేశంలో వెల్లడించారు**
**- నిందితుల నుంచి 6 లక్షల 2,400 రుపాయల నకిలీ నోట్లు, ప్రింటింగ్ సామాగ్రి స్వాధీనం**

**మచిలీపట్నం ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**
పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం సంగముడిలోని ఓ వైన్ షాపులో దొంగనోట్లు గుర్తించిన షాపు నిర్వహకులు దొంగనోట్లపై పోలీసులకు సమచారం ఇచ్చిన వైన్ షాపు నిర్వహకులు దొంగనోట్లపై ఫిర్యాదు నేపథ్యంలో రెండు బృందాలుగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు దర్యాప్తులో భాగంగా దొంగనోట్లు ముద్రిస్తున్న రంజిత్ సింగ్, బ్రహ్మ ఉమా శంకర్, దీలిప్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు పెందుర్తి మండలం కోకవణిపాలెంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని దొంగనోట్లు ముద్రిస్తున్న ముఠా నోట్ల మార్పిడి కోసం 30 వేల అస్సలు డబ్బులు ఇస్తే లక్ష రుపాయాలు నకిలీ నోట్లు ఇస్తున్న ముఠా సంక్రాంతి సందర్భంగా కొంత నకిలీ నోట్లు చెలమణీ చేసిన యువకులు మిగిలిన వాటిని వైన్ షాపులు, పెట్రోల్ బంకుల్లో మార్చేందుకు యత్నం నిందితులపై కేసు నమోదు చేసి బంటుమిల్లి కోర్టుకు తరలించిన పోలీసులు

## డిసెంబర్ 31 నాటికి తొలిదశ నాలుగు బెర్తులవాడరేవు నిర్మాణం పూర్తవుతుంది



**మచిలీపట్నం ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**
డిసెంబరు 31వ తేదీ నాటికి తొలిదశ నాలుగు బెర్తుల ఓడరేవు నిర్మాణం పూర్తవుతుందని మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాసు సింగపూర్ బృందం సభ్యులకు వివరించారు.
బుధవారం సింగపూర్ వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ చౌంగ్ పూ షీన్ నేతృత్వంలో జిల్లాలో ఒకరోజు పర్యటనకు వచ్చిన సింగపూర్ బృందం కలెక్టరేట్లో సమావేశం అనంతరం బందరు ఓడరేవును సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఓడరేవు నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటి దశ ప్రాజెక్ట్ లేఅవుట్ వద్ద మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాసు నిర్మాణం పనుల గురించి సింగపూర్ బృందానికి వివరాలు తెలియజేశారు. ఓడరేవు 2000 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, 13 వందల మంది కూలీలు పనిచేస్తున్నారని తొలిదశ నాలుగు బెర్తుల ఓడరేవు నిర్మాణం ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ నాటికి పూర్తవుతుందని వివరించారు .ఈ పర్యటనలో సింగపూర్ బృందం సభ్యులు డిప్యూటీ సీఈవో తే లియన్ చెన్, సుస్థిర వ్యూహాత్మక ప్రాజెక్టు సీనియర్ మేనేజర్ నిషా షర్మా, ఆర్థిక కన్సల్టెంట్ చువా టెక్ హిం, మరి టైం బోర్డు మారి టైం బోర్డు పుల్లారావు ప్రణాళిక శాఖ రాష్ట్ర ప్రణాళిక శాఖ డైరెక్టర్ రాంబాబు సమన్వయ అధికారి డ్రామా పీడీ శివప్రసాద్ తదితర అధికారులు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరుగొలను హైస్కూల్‌లో రూ. 58.5 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం : పాల్గొన్న స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, ఎమ్మెల్యే యార్లగడ్డ






**కృష్ణా మచిలీపట్నం :(లక్ష్యం న్యూస్)**
బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో 58.5 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ,అంతర్గత రోడ్డు,కంప్యూటర్ క్లాస్ రూమ్, మూడు తరగతి గదులను ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా, రోడ్డు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎంటి కృష్ణ బాబు,గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు,జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్,అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, అనంతరం హైస్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్నారు

## మచిలీపట్నంలో సింగపూర్ బృందం పర్యటన.. జిల్లా ప్రగతిని వివరించిన కలెక్టర్






**కృష్ణా:మచిలీపట్నం, ( 04-02-26 బుధవారం)**
కృష్ణా జిల్లా పర్యటనకు విచ్చేసిన సింగపూర్ బృందం నకు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ డీకే బాలాజీ

# జిల్లాలో వ్యవసాయం, ఆక్వా కల్చర్, పరిశ్రమలు, ఓడరేవు ప్రధానంగా జిల్లా అభివృద్ధికి గ్రోత్ ఇంజన్లుగా దోహదపడతాయి



**మచిలీపట్నం ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**

జిల్లా కలెక్టర్ డీ జే బాలాజీ సింగపూర్ బృందానికి వివరించారు

బుధవారం ఉదయం సింగపూర్ వ్యాపార, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ చొంగ్ ఫూ షీన్ నేతృత్వంలో సింగపూర్ బృందం సభ్యులు డిప్యూటీ సీఈవో తే లియాన్ చెన్ , చువా టైక్ హిం, నిషా షర్దా జిల్లాను అమరావతి ఆర్థిక కారిడార్ లో చేర్చి ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ఉన్న అవకాశాలు, , వనరుల పరిశీలనకు బాపట్ల నుండి బయలుదేరి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మర్యాదపూర్వకంగా వారికి పూల మొక్కలు అందజేసి, శాలువలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని మీకోసం సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో భౌగోళిక స్థితిగతులను, ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ఉన్నటువంటి వనరులను సింగపూర్ బృందానికి విపులంగా తెలియజేశారు జిల్లా కలెక్టర్ బృందానికి వివరిస్తూ జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత సముద్రతీర ప్రాంతం అన్నారు.

బ్రిటిష్ కాలం నుండి ఈ ప్రాంతంలో మంచి వనరులు ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంతం ఉండటంతో పన్నులు ఎక్కువగా వసూలు అయ్యేవన్నారు.

ఇక్కడ ప్రధాన ఇంజిన్ గ్రోత్ వ్యవసాయమేనన్నారు.

ఈ ప్రాంతంలో సంవత్సరానికి వరి, మినుము రెండు పంటలు సాగు చేస్తారన్నారు.

అప్లాండ్ ప్రాంతాలైన మల్లవల్లి, వీరపునేనిగూడెంలలో పారిశ్రామిక వాడలు నెలకొల్పడం జరిగిందన్నారు. 377 పరిశ్రమలకు స్థలాలు కేటాయించామన్నారు.

అలాగే మేధా ఐటి టవర్స్, టిసియల్ కంపెనీ వంటివి ఏర్పాటు చేయబడ్డాయన్నారు.

జిల్లాలో వ్యవసాయం ద్వారా 50 శాతం ఆదాయం లభిస్తోందన్నారు. అందులో 80 నుంచి 90 శాతం ఆక్వాకల్చర్ మీదనే వస్తుందన్నారు

ఈ ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రైతులు ఎల్ ఆకారంలో మట్టి కట్టలు (ఎల్ బండ్) ఏర్పాటు చేసి కూరగాయలు తోటలను పెంచుతూ ఆదాయం లోటు లేకుండా చూసుకుంటున్నారన్నారు. ఇటీవల కాలంలో చాలామంది రైతులు ఈ ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారిస్తున్నారన్నారు.

తొలకరి వర్షాలు పడకమునుపే 32 రకాల విత్తనపు బంతులు (సీడ్ బాల్స్ )తో ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పేరుతో వివిధ రకాల మొక్కలను ప్రయోగాత్మకంగా పెంచడం జరుగుతుందన్నారు తద్వారా భూమి పోషక విలువలతో సారవంతం అవుతుందన్నారు. ఇది భవిష్యత్తులో పెద్ద గేమ్ చేంజర్ గా నిలుస్తుందన్నారు. తద్వారా ఆర్థిక



అభివృద్ధి, నాణ్యత గల పంటలు ఉత్పత్తి, మంచి ధర లభిస్తుందన్నారు.

జిల్లాలోని ఆక్వా కల్చర్ లో ష్రిమ్ప్ రొయ్యల ఉత్పత్తి ప్రధానంగా జరుగుతోందని, దేశంలోనే జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. పలు విదేశాలకు ఎగుమతులు చేస్తున్న చేయడం జరుగుతుందన్నారు ప్రపంచ మార్కెటులో పెద్ద ఎత్తున పోటీ ఉందన్నారు.

ఆక్వా కల్చర్ లో డేటా సేకరణ, ట్రెసబిలిటీ ఇదివరకు సమస్యగా ఉండేదని నేడు ఆక్వా ఎక్స్ఛేంజ్ అనే స్టార్ట్ అప్ కంపెనీతో అనుసంధానం చేసుకొని జిల్లాలో నందివాడ మండలంలోని 6 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా విజయవంతంగా నడుస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగు చేయడం వలన విద్యుత్ బిల్లు ఆదా అవడంతో పాటు కూలి ఖర్చులు తగ్గాయన్నారు. చెరువులో రొయ్యలకు సమానంగా ఆహారం పంపిణీ అవుతుందన్నారు. ఆక్వా కల్చర్ సాగు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటుతోపాటు బీమా సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. చెరువుకు జియో ట్యాగింగ్ చేసి విశిష్ట నంబరు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో మండలమంతా విస్తరిస్తామన్నారు.

రాష్ట్ర రాజధాని అమరావతికి బందరు గ్రీన్ ఫీల్డ్ ఓడరేవు అతి సమీపంలో ఉందన్నారు. ఈ ఓడరేవు ఈ ఏడాది డిసెంబర్ నాటికి నాలుగు బెర్తులతో తొలి దశ పూర్తవుతుందన్నారు.

అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు కూడా దగ్గర ఉన్న ఓడరేవు ఇదేనన్నారు.

హైదరాబాదు నుండి 6 వరసల జాతీయ రహదారి నిర్మించడం జరుగుతుందన్నారు.

గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నం నిలుస్తుందన్నారు.

త్వరలో షిప్ బిల్డింగ్ కూడా ఓడరేవులో చేపట్టడం జరుగుతుందన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో రానున్నాయన్నారు.

అలాగే జిల్లాలో పెడన కలంకారి వస్త్రాలకు మంచి డిమాండ్ ఉందని, ఘంటసాల లోని గౌతమ బుద్ధుని స్థూపాలు, చిహ్నాలు, మ్యూజియం ఉన్నాయని తద్వారా విస్తృతంగా పర్యాటకం అభివృద్ధి చ చెందుతుందన్నారు.

మచిలీపట్నం ఒక గ్రాము బంగారం అనుకరణ ఆభరణాలకు ప్రసిద్ధి చెందిందని, సంవత్సరానికి 120 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందన్నారు.

కూచిపూడి శాస్త్రీయ నృత్యం దేశంలోనే పేరుగాంచిందన్నారు. కూచిపూడి నృత్యానికి సంబంధించి అవసరమైన దుస్తులను, వస్తువులను స్థానికంగానే తయారు చేయించడం జరుగుతుందన్నారు. తద్వారా సాంస్కృతిక వారసత్వ సంపదలను కాపాడుకుంటున్నామన్నారు. అలాగే మచిలీపట్నం శ్రీ పాండురంగ స్వామి దేవాలయం, మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయము, ఆంధ్రమహావిష్ణువు నడయాడిన శ్రీకాకుళము, మంగినపూడి, హంసలదీవి బీచ్లు పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయన్నారు.. ఆక్వా ఎక్స్ఛేంజ్ స్టార్ట్ అప్ కంపెనీ ప్రతినిధి కిరణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ 69 వేల ఎకరాల్లో రైతులు తాము అందించిన సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్నారన్నారు. పెడన కలంకారి కళాకారుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తన పూర్వీకుల నుండి తాను కళను నేర్చుకున్నానని 200 కోట్ల రూపాయల వ్యాపారం చేసేందుకు డిమాండ్ ఉందని సింగపూర్ బృందం సభ్యులకు నిశదీకరించగా బృందం సభ్యులు అతనిని అభినందించారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, రాష్ట్ర ప్రణాళిక శాఖ సంచాలకులు రాంబాబు, సింగపూర్ బృందం జిల్లా సమన్వయ అధికారి డ్వామా పీడీ శివప్రసాద్, మచిలీపట్నం ఇంచార్జ్ ఆర్డీఓ పోతురాజు, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సోమ శేఖర్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, ఐ సి డి ఎస్ పి డి ఎంఎన్ రాణి, డిఆర్డిఏ పిడి హరిహర నాథ్, డిపిఓ అరుణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం వెంకటరావు చేనేత జౌళి శాఖ ఏడి సాయి ప్రసాద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కు ధైర్యమే మందు - కెయూ లో అవగాహన సదస్సులు



**కృష్ణా విశ్వవిద్యాలయం మచిలీపట్నం ఫిబ్రవరి 4 లక్ష్యం న్యూస్**

క్యాన్సర్ రాకుండా ముందుస్తు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా ఆహారపు అలవాట్లు లో క్రమశిక్షణ అవసరం అని వక్తలు ఉద్బోధించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భముగా కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యములో బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాలలో వేర్వేరుగా అవగాహన సదస్సు లు నిర్వహించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లో నిర్వహించిన సదస్సులో బయోటెక్నాలజీ విభాగం సహాయ ఆచార్యులు డా ఎల్. సుశీల క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై వివరించారు.

ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ క్యాన్సర్ తొలి దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే నివారణ సులభం అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన సదస్సులో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారీ కవిత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, ఆచార్య మారుతి, డా. సల్మా, డా. శేషా రెడ్డి, డా. శాంతికృపా, రంగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలంలో కోడూరు లో మెడికల్ క్యాంప్...



**కోడూరు...(లక్ష్యం న్యూస్)**

వరల్డ్ హెల్త్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బెంగళూరు చెందిన డైటీషియన్, న్యూట్రిషన్ డాక్టర్ రవీంద్ర నాథ్, నేతృత్వంలో స్థానిక షెకీనా మినిస్ట్రీస్, బుధవారం బాడీ చెకప్ క్యాంప్ ను,సంస్థ అధినేత మండలి కిరణ్ పాల్ ఆధ్వర్యంలో వైద్య క్యాంప్ ను, నిర్వహించారు. జపాన్ సాంకేతిక పరిజ్ఞానం తో హ్యూమన్ బాడీ మాగ్నెటిక్ ఎనలైజర్ స్కానర్ ద్వారా 38రకాలపరీక్షలు నిర్వహించారు.. ఈ వైద్య శిబిరాన్ని, పాస్టర్ కోట ప్రసాద్,సిద్ధినేని భారత్ రావు, విశాలాంధ్ర రిపోర్టర్ కంచర్లపల్లి నాంచారయ్య, తదితరులు వైద్యశిబిరాన్ని పర్యవేక్షించారు.

# పాత కలప వ్యాపారులకు శాశ్వత షాపులు ఏర్పాటు - ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి





**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 04 (లక్ష్యం న్యూస్)**



పట్టణంలోని బస్టాండ్ వెనుక వైపు రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటున్న పాత కలప వ్యాపారుల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి , శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో, ఆర్టీసీ బస్టాండ్ లోపలి ప్రాంగణంలో వీరికి శాశ్వత షాపులు ఏర్పాటు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వ్యాపారస్తుల విన్నపం మేరకు మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పందించి, ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించారు. బస్టాండ్ వెనుక ఉన్న రోడ్డు పక్కన ఇబ్బందికరంగా ఉన్న వ్యాపారులకు లోపలి ఆవరణలో షాపులు కేటాయించి, వారి జీవనోపాధిని మెరుగుపరచాలని అధికారులను కోరారు. ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ ఈడీ నాగేంద్రప్రసాద్, జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మరియు ఇతర అధికారులు బుధవారం నాడు బస్టాండ్ వెనుక వైపు ఉన్న ప్రాంతాన్ని, లోపలి స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యాపారులకు అద్దె ప్రాతిపదికన షాపులు నిర్మించి ఇచ్చేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, డీపీటీఓ అజిత్ కుమార్, డీఎం వేణు, టీఎన్టీయూసీ నేత కంచర్ల శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, కోడూరు పూర్ణచంద్రరావు, ఘట్ట హేమ్ కుమారు, నెల్లూరు ఈశ్వర్, సింగరేణి పోలయ్య, చంద్ర మరియు డిపో సెక్రటరీలతో పాటు పలువురు పాత కలప వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి దీవెనలు అందుకున్న జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట ఫిబ్రవరి - 04 (లక్ష్యం న్యూస్)**

పట్టణంలో ఉన్న పురుషోత్తమపట్నం నందు అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పెంటేల బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాధా రంగ మిత్రమండలి నాయకులు అచ్చుకోల మురళి,జనసేన పార్టీ నాయకులు దుశ్యాలువా పూలదండలతో పెంటేల బాలాజీనీ సత్కరించి ఘన స్వాగతం పలికారు. తదనంతరం అమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా అచ్చు కోల బ్రదర్స్, సిస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొనీ భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమాలు భక్తులు ప్రజలు, రాధా రంగా మిత్రమండలి సభ్యులు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO